# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 120 | విశాఖపట్నం | 31-1-2026 శనివారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue :120 | VISAKHAPATNAM | 31-1-2026 SATURDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్ PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.
ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902




# గీతంకు భూముల అప్పగింతపై జీవీఎంసీ కౌన్సిల్‌లో రసాభాస

- ఎంపీ భరత్ కోసం మీడియాకు నో ఎంట్రీ.. అడ్డగోలుగా భూ బదలాయింపులు
- రూ.5 వేల కోట్లు విలువ చేసే భూములు ఎంపీకి ధారాదత్తం చేస్తారా?
- ఎవరు ఇచ్చారు మీకు అధికారం.. మీరు సీఎం అయితే ఎంపీ మీ బంధువు అయితే ఇచ్చేస్తారా?
- ఎవరు సొత్తు అనుకుంటారు ? ఎంపీ భరత్ పై కేసు పెట్టాలని సీపీఎం, సీపీఐ డిమాండ్
- వైసీపీ కార్పొరేటర్ కార్పొరేటర్ లక్ష్మణరావుపై దాడి
- కార్పొరేటర్ అల్లు శంకర్రావు పై దాడి.. కాలు, చేయికి గాయాలు
- వైసీపీ నాయకులపై దాడి .. ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంది?
- పేదవాడికి భూమి కావాలంటే ఇస్తారా?
- అధికారం ఇచ్చింది భూములు పంచుకోవడానికా? మీ బంధువులకు ఇవ్వటానికేనా సీఎం చంద్రబాబు గారు
- జనసేన అధినేత ఎక్కడ? ఏమిచేస్తున్నారు?
- భూమిలు దోచుకుంటే మీరు ఎక్కడ ఉన్నారు?
- ఇప్పుడు మాటలు లేవా పవన్ గారు
- మేయర్‌కి చుక్కలు చూపించిన వైసీపీ కార్పొరేటర్లు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయంతో పరుగులు తీసిన జీవీఎంసీ మేయర్








**మీడియాను లోపలికి పంపాలంటూ వామపక్షాలు ఆందోళన... మీడియా లేకుండా చీకటి ఒప్పందాలతో కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తారా... ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా.... పత్రిక స్వేచ్ఛను హరిస్తారా... ఎంపీ కి ప్రజలు ఓట్లేసి గెలిపించింది వేలకోట్ల రూపాయల భూములు దోచుకోవడానికా... అంటూ వామపక్ష కార్యకర్తలు గేట్లను తోసుకుంటూ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు... పోలీసులు వారిని నియంత్రణ చేస్తూ తోపులాట చోటుచేసుకుంది...**

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ ఆక్రమించిన భూముల అంశంపై జివిఎంసి ఎజెండాలో చేర్చిన అంశాన్ని తొలగించాలని, భరత్ ఆక్రమించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె రెహమాన్, సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు ఎం.పైడిరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు ఆర్ కె ఎస్ కుమార్, బి.జగన్ మీడియాతో మాట్లాడుతూ .... ఎంపీ శ్రీ భరత్ ఆక్రమించిన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని, తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ భూమి విలువ సుమారు రూ.5 వేల కోట్లు ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉండి ప్రభుత్వ భూములను రక్షించాల్సిన శ్రీభరత్ భూములను కబ్జా చేయడం దుర్మార్గం అన్నారు. ఈ భూముల క్రమబద్ధీకరణకు జీవీఎంసీ కౌన్సిల్లో పెట్టిన ఎజెండా అంశాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశంలోకి మీడియాని అనుమతించకపోవ డాన్ని నిరసిస్తూ .... వామపక్ష నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున, కౌన్సిల్ హాల్ లోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని నిరోధించే చర్యలు చేపట్టారు. కొంతసేపు తీవ్ర స్థాయిలో తోపులాటలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ బట్టా ఈశ్వరమ్మ, సిపిఐ నాయకులు క్షేత్ర పాల్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం చట్ట విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని వైసీపీ సీనియర్ నేత ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ తెలియజేశారు. విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో శుక్రవారం జరిగిన రసాభాసపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ కౌన్సిల్‌లో వైసీపీ కార్పొరేటర్లపై దాడి చేసి గాయపరిచారని.. మహిళా కార్పొరేటర్లను కూడా చూడకుండా.. డిప్యూటీ మేయర్‌పై పాశవికంగా దాడి చేశారని ఆరపించారు.



రాష్ట్రంలో పలుచోట్ల

## ఏసీబీ మెరుపు దాడులు..

2లో



3లో

## నాపై దాడి ప్రయత్నం వెనుక బొత్స పాత్ర: మేయర్ పీలా



6లో

## ఆస్తమా రావడానికి కారణాలు ఏంటి?

# విదేశాల్లోని వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలి: చంద్రబాబు



**గుంటూరు, పతాకం న్యూస్:** రాష్ట్రంలో ఆధునిక సాంకేతికత అందిపుచుకుని ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసేలా సంజీవని కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరు జీజీహెచ్‌లో పూర్వ విద్యార్థులు 100 కోట్ల రూపాయలతో నిర్మించిన ఎంసీహెచ్ బ్లాక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు, బిల్ గేట్స్ పౌండేషన్ సాయంతో సంజీవని కార్యక్రమం ప్రయోగాత్మకంగా అమలు చేశామని అన్నారు. ఫలితాలు బాగుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా కార్యక్రమం రూపొందించామని తెలిపారు. ప్రపంచంలో ఉండే వైద్య సాంకేతికత మొత్తాన్ని, అత్యవసర వైద్యం అందించేందుకు వీలుగా ఎయిర్ అంబులెన్స్‌లు, డ్రోన్లు అందుబాటులోకి తెస్తామన్నారు. (తరువాయి 3వ పేజీలో)


పతాకం న్యూస్ APTEL/25/A2082 PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా.. అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా.. పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS
State Bank of India
A/c No: 44576280686
IFSC:SBIN00021297
DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## ఆలోచన

మెదడన్నది మనకున్నది...అన్నాడు మహాకవి. మనసు గతి ఇంతే అని పాడాడు ఇంకో కవి. మెదడూ మనసూ ఒకటేనని వివరిస్తారు డాక్టర్లు. ఆ చర్చ అలా వుంచితే నాకేమీ సంతోషంగా లేదు. బాలేదు, దిగులుగా వుంది, బరువుగా వుందని వాపోతుంటారు చాలా మంది. ఈ విషయంలోనూ వైద్యశాస్త్రం క్లియర్‌గానే చెబుతున్నది. ముప్పై మూడేళ్ల పాటు న్యూరో సర్జన్‌గా అంటే మెదడు డాక్టర్‌గా పనిచేసిన డా.ప్రశాంత కట్కోలా ఈ విషయమై మాట్లాడుతూ అసలు మెదడు పనే అది కదా అంటున్నారు. మీ మెదడనేది చాలా సంక్లిష్టమైన అవయవం. అది మీ జ్ఞాపకాలనూ ఆవేశాలనూ స్పర్శనూ చలనాలనూ శ్వాసనూ నియంత్రిస్తుంటుంది. ఆకలి, కోరికలూ ఏవైనా సరే దాని ద్వారానే జరుగుతాయి గనక నిస్సందేహంగా అదే మన శరీరంలో అతి ముఖ్యమైన భాగం. అయితే మెదడు కీలక బాధ్యత మిమ్మల్ని ఆనందంగా వుంచడమేం కాదు. మీ మనుగడను కాపాడ్డమే దాని పని. కనుక మనసో మెదడో దిగులుగా వుందని దిగులు పడకుండా వుండాలంటే మీరు మూడు సూత్రాలు అర్థం చేసుకోవాలంటాడాయన. మొదటిది-పొరబాట్లు నేర్చుకోవ డంలో భాగంగా జరుగుతుంటాయి తప్ప వాటిని వైఫల్యాలుగా భావించకూడదు. మీరు అభివృద్ధి చెందుతున్నారనే అర్థం చేసుకోవాలి. రెండు-అసంపూర్ణత అనేది శాశ్వతంగా వుంటుంది. మీరు ఒకటి పొందాలంటే ఒకటి కోల్పోతుంటారు. ఈ రాకపోకలలోనే సమతుల్యత వస్తుంది, మూడు-ఏదీ ఎప్పుడూ ఒకేలా వుండదు. మీరు నేర్చుకుంటూ మార్చుకుంటూ వుంటారు. ఇందులో ఏదీ లోపం కాదని గ్రహించాలంటాడు. అసలు అన్ని రకాల అభద్రతలనూ అధిగమించడమెలాగన్నదే మెదడు చెప్పే సందేశం, దాంతో ఆనందం కూడా వస్తుందని సారాంశం. భావం సరైందైతే చాలదు, భాషలో వ్యక్తీకరణ కూడా సక్రమంగా వుండాలి. ఒక మంచి మాట చెప్పడానికి మరో పొరబాటు భావం చేరవేయకూడదు.ఈ మధ్య మెగాస్టార్ చిరంజీవి అలాంటి సమస్యలోనే చిక్కుకుపోయారు. తను వెంకటేష్‌తో కలసి నటించిన తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్' విజయోత్సాహంలో మునిగి తేలుతున్నాడాయన. ఈ వేడుకలోనే ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు చిత్ర పరిశ్రమలోకి నిస్సంకోచంగా రావాలని, ధైర్యంగా నిలబ డాలని ఆహ్వానించారు. ఈ చిత్రానికి ఒక నిర్మాత ఆయన పెద్ద కుమార్తె గనక ఈ ప్రస్తావన వచ్చిందన్నమాట. మంచిదే. గతంలో హీరో కృష్ణ కూతురు లేదా మరో హీరో చెల్లెలు సినిమాల్లోకి వస్తామంటే వారి అభిమానులనే పేరిట గగ్గోలు పెట్టి ఆపేశారు. వచ్చిన వారిపై ఎలాంటి మాటలంటున్నారో మొన్ననే డ్రస్సింగ్ డిబేట్‌లో చూశాం. అలా గాకుండా అగ్ర హీరో అమ్మాయిలను ఆహ్వానించడం ఓకే, అంతటితో ఆగని చిరంజీవి సినిమా రంగంలో క్యాస్టింగ్ కౌచ్ వుంటుందనేది నిజం కాదని కొట్టిపారేశారు. ప్రభుత్వాలు నియమించిన కమిషన్లే నిర్ధారించిన నిజం కదా క్యాస్టింగ్ కౌచ్? కోర్టులు కూడా కొన్నిసార్లు ఆదేశాలు జారీచేశాయి. మీ టూ వంటి ఉద్యమాలు, నినాదాలు పుట్టాయి. ఇవన్నీ చిరంజీవికి తెలి యవా? గతంలోనూ ఆయన తన ఇంట్లో ఆడపిల్లలు ఎక్కు వని తను లేడీస్ హాస్టల్ వార్డెన్‌లా వుంటానని వ్యాఖ్యానించి నాలుక్కరుచుకున్నారు. అసమానతలు, అత్యాచారాల పురుషాధిక్య సమాజంలో, అందులోనూ రంగుల రంగమైన సినిమా లోకంలో ఈ సమస్యలు సత్యమేనని అందరికీ తెలుసు. అనుభవాలతో సహా ఎందరో అభినేత్రులు చెప్పారు కూడా. ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు పొమ్మని చెప్పడం వేరు, అసలు సమస్యే లేదని చెప్పడం వేరు కదా. సహజంగానే చిరంజీవిపై నటీమణులు నిరసన చెప్పాల్సి వచ్చింది. మరి ఏమైనా వివరణో సవరణో ఇస్తారో లేదో చూడాలిక. ఎ.ఆర్.రెహమాన్ అనగానే మనకు ఆస్కార్ తెచ్చిపెట్టిన జయహో గీతం, కొత్త బాణీతో వందేమాతరం స్వర కల్పన గుర్తుకు వస్తాయి. కాశ్మీర్ ఉగ్రవాదం నేపథ్యంలో తీసిన 'రోజా' నుంచి వరుసగా గొప్ప చిత్రాలు మదిలో మెదులుతాయి. బ్రిటన్‌లో మకాం వేసి ప్రపంచ సంగీత వేదికపై సగర్వంగా భారత పతాకం ఎగరేస్తున్న సంగీత దిగ్గజం తను. అసలు మన దరిదాపులకు రాని ఆస్కార్లు రెండుసార్లు తెచ్చిపెట్టిన ముద్దుబిడ్డ. అలాంటి అరుదైన అంతర్జాతీయ ప్రతిభాశాలిని కూడా సంఘ పరివార్ మత రాజకీయం వదలిపెట్టడం లేదు. రెహమాన్ ఎక్కడో మాట్లాడుతూ భారత దేశంలో అధికార రాజకీయం మారాక తనకు అవకాశాలు కొంత తగ్గాయనే అభిప్రాయం యథాలాపంగా చెప్పారు. ఇందులో మత కోణం కూడా వుంటే వుండవచ్చన్నారు. దేశంలో పరిస్థితులు గమనిస్తున్న వారెవరికైనా ఈ మాటలు అర్థమవుతాయి. ఒక దశలో తమకు సరైన ఇల్లు అద్దెకు దొరకలేదని షబానా అజ్మీ వంటి నటీమణి చెప్పడం ఎవరికి తెలియదు? కానీ రెహమాన్ ఈ మాట అనడం దేశానికి ద్రోహమైనట్టు విరుచుకు పడ్డారు హిందూత్వ వాదులు. రకరకాల రూపాల్లో దాడి చేశారు. ఎందుకైనా మంచిదని ఆయన కూడా ఒకడుగు తగ్గి తాను ఎవరినీ అనడం లేదనీ, కొన్నిసార్లు తన మాటలు అపార్థం చేసుకోవచ్చని వివరణ కూడా ఇచ్చారు. అయినా ఈ దాడి మాత్రం తగ్గలేదు. రెహమాన్ వివరణ తర్వాత బిజెపి కి సన్నిహితంగా వుండే పరేష్ రావల్ వంటి నటులు సమర్థిస్తూ ప్రకటన చేశారు. కానీ హిందూత్వ ప్రతినిధులు మాత్రం కారాలు, మిరియాలు నూరుతూనే వున్నారు. వారికి తెలిసింది అదొక్కటే మరి. కానీ ఈ దాడి మాత్రం కొనసాగుతూనే వుంది.

### కాకినాడ జేఎన్టీయూలో విద్యార్థులతో

# లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం



**కాకినాడ, పతాకం న్యూస్:** "ప్రభుత్వంలోకి రావడంతోనే మా పని పూర్తికాలేదు, అసలు పని ఇప్పుడే మొదలైంది" అంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో 'హలో లోకేశ్' పేరిట నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థిని ప్రాప్తి యాంకర్ గా వ్యవహరించారు. జీవితంలో తీసుకునే కొన్ని నిర్ణయాలే భవిష్యత్తును నిర్దేశిస్తాయని, తన జీవితంలో పాదయాత్ర అలాంటి కీలక నిర్ణయమని లోకేశ్ అన్నారు. పాదయాత్ర ద్వారా కోట్లాది మంది ప్రజలు, యువత ఆశలు, ఆకాంక్షలు, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించిందని తెలిపారు. ఆ యాత్రలో తాను ఎంతో నేర్చుకున్నానని, నాటి అనుభవాలనే ఇప్పుడు ప్రభుత్వంలో అమలు చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ ఆధారిత అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థుల నుంచి సూచనలు స్వీకరించేందుకు, వారి మనోగతాన్ని తెలుసుకునేందుకు ఇకపై ప్రతినెలా విద్యార్థులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకుని, పాఠ్యప్రణాళిక మెరుగుదలకు ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు. సీఎస్ఆర్ తరహాలో పరిశ్రమలు కూడా పరిశోధనలకు నిధులు కేటాయించాలని ఆయన సూచించారు. మనం ఏ స్థాయిలో ఉన్నా నైతిక విలువలను మరవద్దని విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో నైతిక విలువలు నేర్పించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని తెలిపారు. ఆయనకు కేబినెట్ ర్యాంకు ఇచ్చినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి సదుపాయాలు తీసుకోవడం లేదని గుర్తుచేశారు. 'అమ్మకు చెప్పలేని పని మనం చేయకూడదు' అనే చాగంటి మాట ఎంతో శక్తిమంతమైనదని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టాలన్న లక్ష్యంలో విద్యార్థులంతా భాగస్వాములు కావాలని, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని లోకేశ్ భరోసా ఇచ్చారు.

## దావోస్ పర్యటనలో ఏపీని బెస్ట్‌గా ప్రమోట్ చేశాం: మంత్రి టీజీ భరత్



**కర్నూలు, పతాకం న్యూస్:** ఏపీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఏపీ మంత్రి టీజీ భరత్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఏపీ భవిష్యత్తును మార్చేస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం ఓర్వకల్లు విమానాశ్రయం సమీపంలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులను మంత్రి టీజీ భరత్ పున: ప్రారంభించారు. ఉర్దూ యూనివర్శిటీ నిర్మాణానికి మంత్రి రూ.కోటి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం వరుసగా అధికారంలో ఉండి ఉంటే యూనివర్సిటీ భవన నిర్మాణం ఎప్పుడో పూర్తయ్యేదని చెప్పారు. జగన్ హయాంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో ప్రాజెక్టులు ఆపేశారన్నారు. వీటిలో ఉర్దూ యూనివర్సిటీ, బీసీ భవన్, కాపు భవన్ ఉన్నాయని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. మంచి చేసే నాయకులను ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. సరైన విద్యను అందించి విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావొచ్చని తెలిపారు. తమ దావోస్ పర్యటనలో విద్యా వ్యవస్థపై మంత్రి నారా లోకేశ్‌తో చర్చించామని అన్నారు. మంత్రి నారా లోకేశ్ విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు. దావోస్ పర్యటనలో ఏపీని బెస్ట్‌గా ప్రమోట్ చేశామని ప్రస్తావించారు. ఎప్పుడూ లేని విధంగా కర్నూలు జిల్లాకు భారీగా పెట్టుబడులు తీసుకొస్తున్నామని వివరించారు. ఇప్పటికే రూ.10వేల కోట్ల పెట్టుబడుల పనులు ఏపీలో ప్రారంభమయ్యాయని వెల్లడించారు. రానున్న రోజుల్లో రాష్ట్రానికి రూ.50 వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

## గ్రూప్ 2 లో సత్తా చాటిన చౌడుపల్లి పంచాయతీ కార్యదర్శి విజయశాంతి



**చింతపల్లి, పతాకం న్యూస్ :** జి.కె.వీధి మండలం దారకొండ పంచాయతీ తోకరాయి గ్రామానికి చెందిన గిరిజన యువతి రెడ్డి విజయశాంతి గ్రూప్-2 ఫలితాలలో సత్తా చాటింది. ప్రస్తుతం చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆమె గ్రూప్ 2 ఫలితాల ద్వారా అసిస్టెంట్ సెక్షన్ అధికారిని (సాధారణ పరిపాలన అధికారిని) గా ఉద్యోగం సాధించారు. పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూనే ఉన్నత ఉద్యోగానికి వెళ్లాలనే తపనతో గ్రూప్ 2 పరీక్షలకు సిద్ధమై ఫలితాలలో విజయం సాధించారు. దీంతో రాష్ట్ర కొలువైన అసిస్టెంట్ సెక్షన్ అధికారినిగా కొలువు సంపాదించారు. రాష్ట్ర స్థాయి ఉన్నత ఉద్యోగానికి ఎంపిక కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జి లలిత, సింహాచలం దంపతులు, ఆమె శ్రేయోభిలాషులు, సహచర సిబ్బంది ఆమెకు ఫోన్ ద్వారా అభినందనలు తెలుపుతున్నారు.

### రాష్ట్రంలో పలుచోట్ల

# ఏసీబీ మెరుపు దాడులు..



**అమరావతి, పతాకం న్యూస్:** ఆదాయానికి మించి ఆస్తులకు సంబంధించిన ఫిర్యాదులపై రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అవినీతికి పాల్పడే వ్యక్తులు, సంస్థలపై నిరంతరం నిఘా ఉంచడమే తమ ప్రధాన లక్ష్యమని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ గతేడాది కేసుల సమీక్ష అనంతరం వెల్లడించారు. దానికి తగినట్లుగానే 2026 ప్రారంభం నుంచి తమకు వచ్చిన ఫిర్యాదులను నిశితంగా పరిశీలిస్తోంది. గురువారం రెండు చోట్ల ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేసిన ఏసీబీ శుక్రవారం తెల్లవారుజాము నుంచి క్షేత్రస్థాయిలో తనిఖీలు జరుపుతోంది. నెల్లూరు జిల్లా దగదర్తి తహశీల్దారు పాల కృష్ణ ఇళ్లలో ఓ బృందం సోదాలు నిర్వహిస్తోంది. నెల్లూరు జిల్లాలోని పాల కృష్ణ నివాసంతో పాటు బంధువులు, ఇతరులకు చెందిన 8 ప్రాంతాల్లో తనిఖీలు జరుపుతున్నారు. నగదు, బంగారం, వెండి ఆభరణాలతో పాటు పలు డాక్యుమెంట్లను గుర్తించినట్లు సమాచారం. మరో ఫిర్యాదుపై న్యాయశాఖకు చెందిన ఉద్యోగుల ఇళ్లలోనూ సోదాలు చేస్తున్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని 5 చోట్ల తనిఖీలు చేస్తున్నట్లు ఏసీబీ ప్రధాన కార్యాలయం పేర్కొంది. తాజా సోదాలకు సంబంధించి మధ్యాహ్నం తర్వాత స్పష్టమైన వివరాలు బయటకొచ్చే అవకాశం ఉంది. తిరుపతి జిల్లా రేణిగుంటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తూ సస్పెన్షన్‌కు గురైన ఆఫీస్ సబార్డినేట్ తిరుమలేశ్ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించింది. ఈ మేరకు ఏసీబీ అదనపు ఎస్పీ విమలకుమారి పర్యవేక్షణలో 3 బృందాలు తిరుపతి, నెల్లూరులోని 6 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాయి. తిరుపతి రామచంద్రనగర్‌లోని శ్రీలక్ష్మీ నివాస్ అపార్ట్‌మెంట్లో తిరుమలేశ్ సమక్షంలో ఓ బృందం తనిఖీలు చేసింది. చైతన్యపురంలో జీ ప్లస్ త్రీ భవనం, తిరుచానూరు పరిధిలో 2 స్థలాలతో పాటు మరో 2 ఆస్తుల పత్రాలను గుర్తించారు. నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌తో పాటు భూములు, భవనాలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అక్కడ రూ.15.26 లక్షల నగదు, కిలో 400 గ్రాముల బంగారు, 8 కిలోల 700 గ్రాముల వెండి సామగ్రిని గుర్తించారు. కారు, 3 ద్విచక్ర వాహనాలు, విలువైన గృహోపకరణాలు సోదాల్లో బయటపడ్డాయి. రెండు బ్యాంకు లాకర్లలో నగదు, ఆభరణాలను మదింపు చేయనున్నారు. తిమ్మినాయుడుపాళెంలోని అతని సన్నిహితుల అపార్ట్‌మెంట్లోనూ సోదాలు జరిపారు. అక్కడ కిలో బంగారు ఆభరణాలు, 4 కిలోల వెండి సామగ్రి గుర్తించారు. నగరంలోని గిరిపురంలోని సొంతింటితో పాటు మరో ఇంటిలోనూ నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలోని డీసీపల్లిలోని రెండు ప్రాంతాల్లోనూ తనిఖీలు చేశారు. అక్కడ నిర్మాణంలో ఉన్న జీ ప్లస్ త్రీ భవనానికి సంబంధించిన పత్రాలను గుర్తించారు. ఈ ఆస్తుల విలువ సుమారు రూ.50 కోట్లు ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేశారు. సంబంధిత పత్రాలు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. తిరుమలేశ్‌ను అరెస్టు చేసిన అధికారులు నేడు ఏసీబీ కోర్టుకు తరలించనున్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి పోరాటం చేయాలి: సీపీఎం



**చింతపల్లి, పతాకం న్యూస్:** ఉపాధి హామీ విచట్టాన్ని మహాత్మా గాంధీ పేరు మార్చి వి బి జి రామ్ జి పథకం గా మోడీ ప్రభుత్వం మార్చింది దీనిని నిరసిస్తూ ఉపాధి శ్రామికుల తో ఉపాధి హామీ పథకం కాపాడుకోవడానికి పోరాడు తామని ఉపాధి కార్మికులు చింతపల్లి మండలం చౌడు పల్లి పంచాయతీ పినకొత్తూరు గ్రామము లో అంజిల శనివారం పంచాయతీ తురుబొంగుల గ్రామం లంమ్మ సింగి పంచాయతీ రింగుడు మెట్ట గ్రామం రాజంగి పంచాయతీ. రాజేంద్రపురం గ్రామం లొ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ ఖ్యాతి పొందిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడానికి సమాజం అంగీకరించదన్నారు. పేర్లు మార్చినంత మాత్రాన పేదల బ్రతుకులు మారవున్నారు, కోట్లాది రూపాయలు కార్పొరేట్లకు రాయితీ లిచ్చి, రుణాల రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే ఉపాధి పథకానికి సంవత్సరానికి లక్ష కోట్ల రూపాయలు కేటాయించడానికి బెంబేలెత్తిపోతుందన్నారు. కావున ఉపాధి చట్టాన్ని పాత పద్ధతిలో కొనసాగించాలని సంవత్సరానికి 200 రోజులు పనికల్పించి రోజుకూలి 600 ఇవ్వాలని ఉపాధి చట్టాన్ని కాపాడుకోవడానికి పేద ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## అమరావతికి తిరిగి రావాలి: చంద్రబాబు

ఈ సందర్భంగా మాట్లాడిన సత్య కుమార్, జగన్ కేవలం పది శాతం నిధులు ఖర్చు చేసిన మెడికల్ కలేజీలు పూర్తి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రక్షణ రంగంలో కూడా పీపీపీ అమలు చేస్తుంటే వైద్య రంగంలో పీపీపీ తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారం పైన వైఎస్సార్సీపీ వితండవాదం చేస్తోందని మండిపడ్డారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, చంద్రబాబు గతంలో హైదరాబాద్‌లో జీనో వ్యాలీ, విశాఖలో మెడిటెక్ జోన్ ఏర్పాటు చేయడం వల్లే వైద్య రంగం పురోగతి చెందిందని అన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో అదనపు బ్లాకుల నిర్మాణానికి తులసి రామ చంద్ర ప్రభు రూ.10 కోట్లు ఇచ్చారని మరి కొందరు దాతలు కూడా అభివృద్ధి కోసం ముందుకు వచ్చారని తెలిపారు. గతంలో టీడీపీ అధికారంలో ఉండగా శిలాఫలకాలు వేసిన ప్రాజెక్టులను వైఎస్సార్సీపీ నిలిపివేసిందని కూటమి వచ్చాక వాటన్నింటిని పూర్తి చేస్తున్నట్లు వివరించారు.

# విదేశాల్లోని వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలి: చంద్రబాబు



(మొదటిపేజీ తరువాయి)

విదేశాల్లో ఉన్న వైద్య నిపుణులు అమరావతికి తిరిగి రావాలని విజ్ఞప్తి చేశారు. జింకానా తరపున ఎంసీహెచ్ బ్లాక్ ఏర్పాటు చేసినట్లే రాష్ట్రంలోని మిగతా కళాశాలల్లో పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. సంపాదన వల్ల మనిషికి తృప్తి రాదని, ఆ డబ్బును సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే నిజమైన సంతోషం దాగి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పీపీపీ విధానం వల్లే దేశంలోని జాతీయ రహదారులు అద్భుతంగా తయారయ్యాయని అందుకే వైద్య రంగంలో మౌలిక వసతుల కల్పన ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. "ఆర్థిక అసమానతలు తగ్గాలి పేదరికం లేని సమాజం చూడాలి. ఆర్థిక అసమానతలు తగ్గించే వ్యవస్థకు శ్రీకారం చుట్టాలి. పీ4 కార్యక్రమానికి ముందుకు రావాలని అందరినీ కోరుతున్నా. సంపాదనలో కొంతభాగం సమాజానికి వెచ్చించాలి. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే ప్రథమస్థానంలో భారత్ ఉండాలనేది మనందరి ఆకాంక్ష. స్వర్ణాంధ్ర విజన్ 2047 తయారుచేశాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. "మనం మాత్రమే కాదు, సమాజం కూడా బాగుం డాలనేది మన సంస్కృతి. అనేక సేవా కార్యక్రమాలకు ముందుకొచ్చి భారీగా విరాళాలు ఇస్తున్నారు. పిల్లలు ఎంత పెద్దవాళ్లయినా జీవితాంతం ఏ సహాయం కావాలన్నా అందించే సంస్కృతి మనది. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. చైతన్యం పెరిగింది సేవా కార్యక్రమాలకు చాలామంది ముందుకొస్తున్నారు. జన్మభూమి కార్యక్రమానికి పిలుపు ఇవ్వగానే అభివృద్ధికి దోహదం చేశారు. ఆర్థిక అసమానతలు తగ్గితేనే సమాజం బాగుంటుంది. చదువు అనేది గేమ్‌ఛేంజర్ సరైన సమయంలో నిర్ణయాలు ఉండాలి. భారతరత్నకు మారుపేరుగా కలాం నిలిచారు. సాధారణ కుటుంబంలో పుట్టినా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఉన్నత స్థితికి చేరుకుంటారు." అని చంద్రబాబు తెలిపారు.

## మార్చిలోగా బీఎన్ రోడ్డు పనులు పూర్తి



**చోడవరం, పతాకం న్యూస్:** చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో బీఎన్ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని, మార్చి నెలాఖరుకల్లా పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ జాన్ సుధాకర్, ఈఈ సాంబశివరావు జిల్లా జడ్జికి స్పష్టం చేశారు. బీఎన్ రోడ్డు అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యంపై స్థానిక న్యాయవాది కాండ్రేగుల డేవిడ్, తదితరులు జిల్లా కోర్టులో దాఖలు చేసిన కేసుకు సంబంధించి స్థానిక కోర్టు విచారణకు హాజరైన ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులు, రోడ్డు పనులకు సంబంధించిన పురోగతిని వివరించారు. ప్రభుత్వం రోడ్డు కాంట్రాక్టర్‌కు రూ.10 కోట్ల బకాయిలు చెల్లించిందని, వడ్డాది-చోడవరం మధ్య పనులు మొదలయ్యాయని వివరించారు. మార్చి నెలాఖరుకల్లా పనులు పూర్తవుతాయని హామీ ఇచ్చారు. తరువాత జిల్లా జడ్జి ఎం.హరినారాయణ కేసును ఫిబ్రవరి 28వ తేదీకి వాయిదా వేశారు. అనంతరం న్యాయవాది కాండ్రేగుల డేవిడ్ కోర్టు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, బీఎన్ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమైనందున మార్చిలోగా పూర్తి చేస్తామన్న ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారుల హామీని నమ్ముతున్నామని చెప్పారు. విజయరామరాజుపేట, వడ్డాది వంతెనలతోపాటు, కల్వర్టుల నిర్మాణం కూడా త్వరిగతిన పూర్తి చేయాలని కోరారు.

## నాపై దాడి ప్రయత్నం వెనుక బొత్స పాత్ర: మేయర్ పీలా



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** తనపై దాడి ప్రయత్నం వెనుక మాజీ మంత్రి, వైసీపీ నేత బొత్స సత్యనారాయణ పాత్ర ఉందని విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు ఆరోపించారు. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీరు బాగోలేదని.. ఆయన తీరును ఖండిస్తున్నానని పేర్కొన్నారు. తన మీద దాడి చేయడానికే వైసీపీ సభ్యులు కౌన్సిల్‌కు వచ్చారని తెలిపారు. తనపై ముగ్గురు వైసీపీ సభ్యులు దాడికి ప్రయత్నం చేశారని.. అందుకే వారిని సస్పెండ్ చేశామని చెప్పుకొచ్చారు. మేయర్ పోడియం మీదకి దూకి తనపై దాడికి ప్రయత్నించారని.. దాడి చేసిన వారిలో వైసీపీ డిప్యూటీ మేయర్ సతీశ్ కూడా ఉన్నారని తెలిపారు. తనపై దాడి ప్రయత్నం వెనుక బొత్స పాత్ర ఉందని భావిస్తున్నానని చెప్పుకొచ్చారు. బొత్సకు జీవీఎంసీ కౌన్సిల్‌లో సభ్యత్వం లేదని అన్నారు. వైసీపీ వాళ్లు మేయరైన తనను టార్గెట్ చేశారన్నారు. వారు టార్గెట్ చేయాల్సింది సబ్జెక్టును అని హితవు పలికారు. గీతం భూముల విషయంలో కౌన్సిల్ తప్పు చేయలేదని పీలా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## దాట్ల వెంకటేష్ రాజుపై దాడి కేసులో ముగ్గురు అరెస్ట్: రిమాండ్‌కు తరలింపు

**రాజవొమ్మంగి,పతాకం న్యూస్:** రాజవొమ్మంగిలో సంచలనం సృష్టించిన దాట్ల వెంకటేష్ రాజు, ఎంపీపీ గోము వెంకట లక్ష్మిలపై దాడి కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈనెల 26వ తేదీ రాత్రి రాజవొమ్మంగి నుండి లబ్బర్తి గ్రామానికి కారులో వెళ్తున్న వారిపై కింద్ర జంక్షన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, రంపచోడవరం డిఎస్పీ జి.ఎస్. ప్రశాంత్‌ల ఆదేశాల మేరకు రాజవొమ్మంగి సీఐ గౌరీ శంకర్, ఎస్ఐ శివకుమార్,జడ్డంగి ఎస్ఐ చినబాబుల ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుల కోసం రాజమండ్రి, ఏలేశ్వరం, సీతానగరం ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, జనవరి 29వ తేదీ సాయంత్రం ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో అంబటి అఖిల్ బాబు, కొమ్ముల జోహిరామ్స్, చిడిపి వెంకటేష్‌లు ఉన్నారని, వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శివకుమార్ వెల్లడించారు.

## నక్కపల్లి,రాజయ్యపేట హైస్కూల్స్‌ను సందర్శించిన జిల్లా అకడమిక్ మోనిటరింగు సభ్యులు



**నక్కపల్లి, పతాకం న్యూస్:** మండలంలో నక్కపల్లి, రాజయ్యపేట ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ సభ్యులు పలు పాఠశాలలను సందర్శించారు. పదవ తరగతి కి అమలవుతున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై వారు పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. విద్యార్థుల నోటుబుక్కులు, అసెస్మెంట్ రిజిస్టర్లు, రోజువారి జరుగుతున్న స్లిప్ టెస్టులను, పరిశీలించి ఫలితాల సగటును పరిశీలించారు .విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకము అమలవుతున్న తీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల లో రైజింగ్ స్టార్స్(వెనుకబడిన విద్యార్థులు)లను షైనింగ్ స్టార్స్ గా మార్చడానికి ఉపాధ్యాయులు చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పి విజయ, రాజయ్యపేట హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, మరియు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ సభ్యులు మండల విద్యాశాఖ అధికారి వన్ 1 నరేష్, ఎంఈఓ టు నాగన్న దొర ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు, రాజేష్ , కోడి నానాజీ, వై శ్రీనివాసరావు , మృత్యుంజయరావు, తదితరులు పరిశీలనలో పాల్గొన్నారు

## బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్త మండలి ప్రమాణ స్వీకారం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం సమీపంలోని బలిఘట్టం శ్రీశ్రీరాజరాజేశ్వరి సమేత బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన ధర్మకర్త మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా జరిగింది. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుల్ల శ్రీను చైర్మన్‌గా ప్రమాణం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి కమిటీ కృషి చేయాలని సూచించారు. పెద్దచెరువు వద్ద 108 అడుగుల పార్వతీ పరమేశ్వరుల విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, దుర్గా మల్లేశ్వరి ఆలయ చైర్మన్ నాగేంద్ర రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆదిలక్ష్మి, ఆలయ అర్చకులు, టిడిపి నాయకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

## మై భారత్-శ్రీవేమా ఎన్జీవో ఆధ్వర్యంలో నేషనల్ ఓటర్స్ అవేర్నెస్ ర్యాలీ




**నర్సీపట్నం, పతాకం న్యూస్:** భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్, శ్రీవేమా ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కళాశాల యువతి-యువకులతో నేషనల్ ఓటర్స్ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకుని తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంచి 100 శాతం పోలింగ్ సాధించడమే ఈ ర్యాలీల లక్ష్యమన్నారు. శ్రీవేమా ఎన్జీవో సెక్రటరీ బోలెం శివ మాట్లాడుతూ, మంచి ప్రభుత్వం, మంచి నాయకులు రావాలంటే ఓటు కీలకమని, యువత తమ ఓటును సక్రమంగా వినియోగించి దేశ నిర్మాణంలో బాధ్యత వహించాలని అన్నారు. ఈ ర్యాలీలో సుమారు 200 మంది యువతి-యువకులు పాల్గొని ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు.

## ఆకట్టుకుంటున్న సెంట్రల్ పార్కులో ఏర్పాటు చేసిన ఫ్లవర్ షో



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖ ఉత్సవ్‌లో భాగంగా సిటీ సెంట్రల్ పార్కులో ఏర్పాటుచేసిన ఫ్లవర్ షో సందర్శకులను ఆకట్టుకుంటోంది. అందరికీ అందుబాటులో నగరం మధ్యన ఉండడంతో పెద్దఎత్తున సందర్శకులు భారీగా తరలివచ్చారు. మరోవైపు ఆర్కే బీచ్‌లో ప్రధాన వేదికపై సంగీత కళాకారుడు అభిజిత్ నాయర్ ప్రదర్శన యువతను అలరించింది. ఆయన ఆలపించిన గీతాలు మైమరిపించాయి. ఫుడ్ స్టాళ్లు రద్దీగా మారాయి. మంగమారిపేటలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మత్స్యకారులకు బోట్ల పోటీలు ప్రారంభించారు. ఇంటాక్ సాయంతో యువతకు ట్రెజర్ హంట్ కార్యక్రమం ఏర్పాటుచేశారు. మరోవైపు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాప్) అధికారుల పర్యవేక్షణలో బీచ్ వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఏయూ మైదానంలో శుక్రవారం ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. అదేవిధంగా సాగర్‌నగర్‌లోని సన్ ఇంటర్నేషనల్‌లో వంటల పోటీలు, వైజాగ్ క్రౌన్ ఫైనల్ పోటీలు జరగనున్నాయి. ఆర్కే బీచ్‌లో శుక్రవారం సినీ గాయకుడు రామ్ మిరియాల సంగీత విభావరి ఏర్పాటుచేశారు.

## వైసీపీ నేత దాట్ల వెంకటేశ్వర రాజును పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష దేవి దంపతులు



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఇటీవల గుర్తుతెలి యని వ్యక్తుల దాడిలో గాయపడ్డ వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజును రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ ఆయన ఇంటి వద్ద పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ నేరస్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై శివకుమార్ కు సూచించారు. జాతీయ రహదారి చుట్టుపక్కల పెట్రోలింగ్ పెంచాలని, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే విచారణ చేపట్టాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో రహదారి చుట్టుప్రక్కల మద్యం సేవించే వారే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిని కట్టడి చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, నియోజకవర్గ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ లోత లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ, బంటుపల్లి చందర్రావు, జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి త్రిమూర్తులు, పి.వి ఎస్ అప్పారావు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి: జెడ్డంగి ఎస్సై చినబాబు



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్:** పోలవరం జిల్లా, రాజవొమ్మంగి మండలం, ఏ బి కాలనీ గ్రామంలో జెడ్డంగి ఎస్సై చినబాబు ఆధ్వర్యం లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని, మొబైల్ ఫోన్‌లు, ఇంటర్నెట్, బ్యాంకింగ్ యాప్‌లు ఉపయోగించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా ఓటిపి, ఏటీఎం వివరాలు అడగడం, నకిలీ లింకులు పంపి బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బు దోచుకోవడం, నకిలీ ఉద్యోగాలు, లోన్లు, లాటరీలు చూపించి మోసం చేయడం, సోషల్ మీడియా ఖాతాలు హ్యాక్ చేసి డబ్బులు అడగడం లాంటి సందర్భాలలో సైబర్ నేరగాళు మనల్ని మోసం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దీని నుండి రక్షణ పొందడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎవరికీ ఓటిపి, ఏటీఎం నంబర్, పిన్ నంబర్ తెలియజేయకూడదు, తెలియని లింకులను క్లిక్ చేయకూడదు, బ్యాంక్ లేదా పోలీసులమని చెప్పి కాల్ చేస్తే నమ్మకూడదు, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలని సూచించారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, లేదా ష.ష.ష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఆఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆలస్యం చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం తగ్గుతుందని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం ద్వారా మన కుటుంబాన్ని, మన డబ్బును సంరక్షించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాతవరం మండల కేంద్రంలో ఘనంగా జనసేన జెండా దిమ్మ ఆవిష్కరణ

**నాతవరం, పతాకం న్యూస్:** నాతవరం మండల కేంద్రంలో జనసేన పార్టీ జెండా దిమ్మ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జనసేన సీనియర్ నాయకులు ఈరుడు బద్రి, చిన్నరాజు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు అప్పన్న ఎన్ఎస్జి దొరబాబు జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా దొరబాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో పర్యటిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమున్న అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, మండల యూత్ అధ్యక్షులు బైన మురళి, జాయింట్ సెక్రటరీ గొంప కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు మోక్షం కలిగేనా?



**అమరావతి, పతాకం న్యూస్:** ప్రతి గిరిజన గ్రామానికీ కనీసం అంబులెన్స్ వెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వీటికోసం ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు మంజూరు చేసింది. అయితే, అటవీశాఖ నుంచి అనుమతులు రాకపోవడంతో ఆ రోడ్ల నిర్మాణానికి నోచుకోవడం లేదు. దీంతో అటవీశాఖ అనుమతుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో మొత్తం 81 రహదారులు నిర్మించాల్సి ఉంది. ఇందులో పార్వతీపురం పంచాయతీ డివిజన్ పరిధిలో 11, పాలకొండ డివిజన్‌లో 38, పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో 26, సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఆరు రహదారులు ఉన్నాయి. మొత్తం 81 రోడ్లకు రూ.109కోట్లు మంజూరయ్యాయి. ఇందులో 53 రహదారులకు అటవీశాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. వీటిలో పార్వతీపురం డివిజన్‌లో 11, పాలకొండ 23, పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని 19 రహదారులు ఉన్నాయి. అనుమతులు వస్తేగానీ ఈ పనులు ప్రారంభంకావు. ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో గాని, మైదాన ప్రాంతాల్లో గాని బీటీ రహదారులు లేదా నూతన రోడ్ల నిర్మాణానికి అత్యధికంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులను వినియోగిస్తున్నారు. ఈ నిధులే కీలకంగా మారుతున్నాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ పథకం పేరుమార్చి కొత్త బిల్లును తెచ్చి పలు నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు రహదారుల నిర్మాణానికి పెద్ద ఆటంకంగా మారాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం పది శాతం నిధులు చెల్లించేవి. దీనివల్ల నిధులకు కొరత ఉండకపోవడంతో పనులు వేగవంతంగా జరిగేవి. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం కేంద్రం 60 శాతం నిధులు మాత్రమే ఇవ్వనుంది. మిగతా 40శాతం రాష్ట్రమే భరించాలి. సకాలంలో ఈ నిధులు ఖర్చు చేయకపోతే మురుగుపోయే పరిస్థితి ఏర్పడనుంది. ఇటువంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధుల ద్వారా రహదారుల నిర్మాణాలు జరుగుతాయా? లేదా అన్న సందేహం నెలకొంది. ఇప్పటికైనా ఇంజనీరింగ్, అటవీశాఖాధికారులు సంయుక్తంగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జిల్లాలో మంజూరైన రహదారులను వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



**విజయనగరం, పతాకం న్యూస్:** ఇంటర్ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం, క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. స్థానిక జీజే కళాశాల మైదానంలో పట్టణ సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్ఫూర్తి-విజయానికి సోపానం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఒక ప్రణాళికతో చదవాలన్నారు. పరీక్ష రాయడానికి సాధన ఎంత అవసరమో, రాసేటప్పుడు ప్రదర్శన కూడా అంతే అవసరమన్నారు. సహనం, సాధన, క్రమశిక్షతో చదవడం వలన మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్లను మంచికే తప్ప చెడు మార్గాలకు ఉపయోగించరాదని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే 1930కి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం అవ్వాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై మోటివేషన్ స్పీకర్స్ చంద్రశేఖర్, ఉదయ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతిభావంతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు వెంకటేశ్వరరావు, మనీషారెడ్డి, ఎస్ఐలు, డీఐఈవో నాగేశ్వరరావు, అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ గౌరీ శంకర్



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** పోలవరం జిల్లా రాజవొమ్మంగి గ్రామం లో ఉన్న జడ్పీ హైస్కూల్లో సిఐ గౌరీ శంకర్, ఎస్సై శివకుమార్ లు వివిధ అంశాలపై అవగాహన కల్పిం చారు. ఐటీ రంగం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మనీ అంతా ఆన్లైన్ ద్వారానే ట్రాన్సాక్షన్ అవుతుందని, ఈ విషయం గ్రహించిన సైబర్ నెరగాళ్లు అమాయకులకు ఏపీకే ఫైల్స్, క్యూఆర్ కోడ్, యాప్ లింక్స్, గిఫ్ట్ వోచర్స్ వంటి మోసపూరితమైన మెసేజ్లు పంపించి, తద్వారా డబ్బులు ఆన్లైన్ ద్వారా ట్రాన్స్ఫర్ చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి అప్రమత్తత, అవగాహన ఒక్కటే నివారణ మార్గం అని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఏపీకే ఫైల్స్, యాప్ లింక్స్, క్యూఆర్ కోడ్ వంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండి డబ్బులను కాపాడుకోవాలని సూచించారు. సైబర్ నేరం జరిగి డబ్బులను పోగొట్టుకున్న బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మీ వివరాలు వెంటనే తెలియజేసి ఫిర్యాదును రిజిస్టర్ చేసుకోవాలని అనంతరం దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని, ఇలా ఫిర్యాదు చేయడం వలన మనీ వాళ్ళ అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ అవ్వకుండా తిరిగి లబ్ధిదారుని ఖాతాలోకి డబ్బులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**నక్కపల్లి, పతాకం న్యూస్ :** మార్చి నెలలో నిర్వహించబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయడంలో మండలంలో ఉపాధ్యాయులు మరింత ప్రత్యేక దృష్టి స్తున్నారు దీనిలో భాగంగా శుక్రవారం దేవవరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక గణిత పరీక్ష ను స్థానిక మండల విద్యాశాఖ అధికారి వన్ కె నరేష్ పరిశీలించగా స్థానిక కేజీబీవీ ఉన్నత పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ నలీమా ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత పరీక్షను సాయంత్రం ఐదు గంటలకు మండల విద్యాశాఖ అధికారి 2 రుత్తల నాగన్న దొర పరిశీలించారు. పరీక్షలకు అతి తక్కువ సమయం ఉండడంతో అధికారుల పరిశీలనలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు మరింత కృషి చేస్తున్నారు ప్రతిరోజు జిల్లా కలెక్టర్ గారు ఆదేశాల మేరకు అదనపు తరగతుల సమయంలో పాఠశాలలు సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు అధికారులు సమిష్టిగా పనిచేసే మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు

## బాల్య వివాహాలు చేయిస్తే జైలుశిక్ష: కలెక్టర్



**విజయనగరం, పతాకం న్యూస్:** బాల్య వివాహాలు చేసినా.. లేదా ప్రోత్సహించినా సం బంధిత వ్యక్తులకు రెండేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమా నా విధించనున్నట్లు కలెక్టర్ రామసుందర్ రెడ్డి తెలిపా రు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో బాల్య వివాహాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించే ప్రచార రథాన్ని ఆయన సాయం త్రం ప్రారంభించారు. అనంతరం దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. గ్రామాల్లో బాల్య వివా హాల వల్ల కలిగే అనర్థాలపై ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ విమలరాణి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి లక్ష్మి, బెజ్జిపురం యూత్ క్లబ్ పీడీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలు, వివిధ అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. కలెక్టర్లతో ం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడా రు. ఈసందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ, ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు అందించే సేవలు, దేవాలయాల్లో భక్తుల కు కల్పిస్తున్న సౌకర్యాలపై సీఎస్ చర్చించారు. రెవెన్యూ రికార్డుల సవరణ, ఎఫ్ లైన్ సర్వే, భూములు రీ సర్వే ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి విత్తనాలు, యూరియా లభ్యత, నాణ్యతపై దృష్టి పెట్టాలని సూచించారు. పురపాలక ప్రాంతాల్లో రహదారులు, గుంతల పూడ్చివేత, తాగునీ టి సరఫరా, వీధి దీపాల నిర్వహణపై ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయాల ఆధారంగా చర్యలు తీసుకోవాల ని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రామసుందర్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ సేతు మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

## జోగంపేట జడ్పీటీసీ హైస్కూల్‌లో అకడమిక్ మానిటరింగ్ టీమ్ తనిఖీ



**గొలుగొండ, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా అకడమిక్ మానిటరింగ్ టీమ్ అధికారులు సి.వి.సత్యనారాయణ, రాజ్ గోపాల్ జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల సందర్శనలో భాగంగా వారు ప్రతి తరగతిని క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ప్రధానంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు తీరుపై అధికారులు ఆరా తీశారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలు తగ్గిన నేపథ్యంలో ఈ ఏడాది అటువంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల చదువులో వెనుకబాటును గుర్తించి,వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. ప్రణాళికాబద్ధంగా బోధన చేస్తూ ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బోధనలో అవసరమైన మార్పులు, విద్యార్థులకు అందజేయాల్సిన మెటీరియల్‌పై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనగా,అధికారుల బృందం విద్యార్థులకు పలు మెళకువలు నేర్పించారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

**చింతపల్లి, పతాకం న్యూస్:** చింతపల్లి మేజర్ పంచాయతీ ఎస్సీ కాలనీలో మంచినీటి సరఫరా గత రెండు రోజులుగా పైపులైను పాడాయి నీటి కొరత తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకొని సర్పంచ్ దురియా పుష్పలత స్పందించి నూతనంగా మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటిని జాగ్రత్తగా వాడుకోవాలి మంచినీటి సరఫరా టాప్ లకు వ్యక్తిగత కనెక్షన్స్ పెట్టుకొని వీధిలో ప్రజలు మంచినీటి కొరత తెచ్చుకోవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితుతీ అధికారులు మరియు ఎస్సీ కాలనీ గ్రామస్తులుపాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును అడ్డుకున్న గ్రామస్థులు




**చీపురుపల్లి, పతాకం న్యూస్:** పట్టణంలోని జి.అగ్రహారం గుండా వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఆ గ్రామస్థులు అడ్డుకున్నారు. తమ గ్రామం వైపు ఉన్న సర్వీసు రోడ్డులో అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని వేరే చోటుకు మార్చాలని కోరుతున్నా, అధికారులు పట్టించుకోకపోవడంతో బస్సును అడ్డుకుని, తమ నిరసన తెలిపారు. కొత్తగా నిర్మించిన ఆర్వోబీకి ఆనుకుని, జి.అగ్రహారం వైపు సర్వీసు రోడ్డు వేశారు. అయి తే, ఈ రోడ్డుకు అడ్డంగా విద్యుత్ స్తంభం ఉంది. దీనివల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. దీన్ని వేరే ప్రదేశానికి మార్చాలని స్థానికులు ఎప్పటి నుంచో కోరు తున్నారు. ఈనేపథ్యంలో స్థానికులు గురువారం రోడ్డెక్కారు. ఆర్టీసీ బస్సును అడ్డుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడారు. స్తంభాన్ని త్వరలోనే వేరే ప్రదేశానికి తరలిస్తా మని సంబంధితఅధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్థులు శాంతించారు.

## దేవరా మాడుగుల పాఠశాల సందర్శించి ఆరోగ్య సూత్రాలు తెలిపిన వైద్యులు



**వై రామవరం,పతాకం న్యూస్:** చవిటి దిబ్బలు పి. హెచ్.సీ. మెడికల్ ఆఫీసర్ శ్రావణి , సీ. హెచ్.ఓ.యస్. హిమ బిందు, సూపర్వైజర్ లక్ష్మి దేవి, యం. పి. హెచ్. ఏ. కుమార్ స్వామి, ఏ. న్. యం. పి. ఏసురత్నం, ఆశా వర్కర్,దేవరామాడుగుల ఎంపీపీ స్కూలునూ సందర్శించారు. మలేరియా, టైఫాయిడ్ గురించి చక్కగా పిల్లలకు తెలిపారు. పిల్లల ఫుడ్ మెనూ పర్యవేక్షించారు. పిల్లలకు దగ్గర ఉండి ఐరన్ టాబ్లెట్స్ లు వేయడం జరిగింది.పిల్లల ఆరోగ్యం గురించి వైద్య సిబ్బంది అడిగి తెలుసుకున్నారు.

## హాట్ మిక్సింగ్ ప్లాంట్ కాలుష్యం తగ్గించేందుకు కాంట్రాక్టర్ హామీ.. రహదారి పనులు త్వరలో ప్రారంభం



**రావికమతం, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోట గ్రామంలో ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణానికి అవసరమైన హాట్ మిక్సింగ్ ప్లాంట్లో కాలుష్యం లేకుండా మెటీరియల్ తయారు చేస్తామని కాంట్రాక్టర్ గౌతమ్ రెడ్డి లిఖితపూర్వకంగా అంగీకరించారు. స్థానికుల ఇబ్బందులు పరిగణనలోకి తీసుకుని కొత్తకోట గ్రామ రహదారి పునర్నిర్మాణానికి ఫెబ్రవరి 2 నుంచి పనులు ప్రారంభించి 12న పూర్తి చేస్తామని, రోలుగుంట నుంచి వడ్డాది వరకు రహదారి మార్చి 31 లోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఏప్రిల్ 1 నుంచి ప్లాంట్ను పూర్తిగా ఆపేస్తామని కూడా తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థనపై జనసేన చోడవరం ఇంచార్జ్ పీవీఎస్ ఎన్ రాజు జనవరి 28న క్షేత్రస్థాయిలో పరిశీలించి, కాలుష్య ఇబ్బందులు గుర్తించి కాంట్రాక్టర్కు ప్లాంట్ను తాత్కాలికంగా ఆపమని సూచించారు. వెంటనే ఆపేశారు. ఆర్ అండ్ బి, పొల్యూషన్ కంట్రోల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. ఈరోజు కొత్తకోటలో జరిగిన సమావేశంలో అధికారులు, కాంట్రాక్టర్లు రాజుతో చర్చించి, కాలుష్యం తగ్గించే ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నిర్ణయించారు. ప్లాంట్లో అత్యంత నాణ్యమైన ఆయిల్స్ ఉపయోగించి, ముడి పదార్థాల్లో డస్ట్ పూర్తిగా తొలగించి కాలుష్యాన్ని చాలావరకు తగ్గిస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వడ్డాది, నర్సీపట్నం ఆర్ అండ్ బి ఇంజనీర్లు నాయుడు, శ్రీనివాస్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ జ్యోతిరెడ్డి, స్థానిక నాయకులు గట్రెడ్డి దివాకర్, సీతా గిరి, దాసరి చిన్నబ్బాయి, పార్టీ నాయకులు చింతల కిషోర్, లొట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## 2 నుంచి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర




**అమరావతి, పతాకం న్యూస్:** ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రను ఫిబ్రవరి రెండు నుంచి ప్రారంభించనున్నట్లు ఏపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఫిబ్రవరి రెండు నాటికి ఉపాధి హామీ పథకం ప్రారంభించి 20 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ యాత్రను అదేరోజు అనంతపురం జిల్లా బండ్లపల్లి నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. తానే స్వయంగా అన్ని జిల్లాల్లో యాత్రలో పాల్గంటానన్నారు. కొత్త చట్టంతో ఉపాధి హక్కును కాలరాస్తున్నారని తెలిపారు. మాజీ సిఎం జగన్ పాదయాత్రపై స్పందించిన ఆమె అధికారం కోసమే ఈ పాట్లని వ్యాఖ్యానించారు. జగన్‌కు అధికారం సూటవ్వలేదన్నారు. చిత్తశుద్ధి లేని పాదయాత్రల వల్ల ఏ ప్రయోజనం ఉండదన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, పార్టీ నాయకులు నరహరిశెట్టి నర్సింహారవు తదితరులు పాల్గన్నారు.

## కార్పొరేట్ల కోసమే భూ సేకరణ




**ఎన్‌టిఆర్ జిల్లా, పతాకం న్యూస్:** రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో రైతుల నుంచి భూములు లాక్కొని ఎవరికో లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమని అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ హెచ్చరించారు. కేరళ, కర్ణాటక, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఔటర్ రింగ్ రోడ్లకు తక్కువ భూమి సేకరించారని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో అవసరాలకు మించి బలవంతపు భూసేకరణ జరుగుతోందన్నారు. రాజధాని అమరావతి ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లో పేర్కొన్న ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం పొన్నవరం -- మధిర క్రాస్ రోడ్డు వద్ద గల బాధిత రైతుల భూములను ఆయన పరిశీలించారు. అనంతరం నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేపట్టారు. మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రైతులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విజూ కృష్ణన్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో బలవంతపు భూసేకరణ జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 పైసలకే పలు కార్పొరేట్ కంపెనీలకు వేలాది ఎకరాలు కట్టబెడుతోందన్నారు. రైతుల నుంచి తీసుకున్న భూములనూ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందని విమర్శించారు. గ్రామ సభల్లో రైతులను ఒప్పించి భూములు తీసుకోవాల్సి ఉందన్నారు. రైతులకు కనీసం 60 రోజులు సమయం ఇవ్వాలని, కానీ ప్రభుత్వం 21 రోజులు మాత్రమే సమయం ఇచ్చి నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఒకవేళ భూములను తీసుకుంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బాధిత రైతులకు మార్కెట్ విలువ ప్రకారం నాలుగు రెట్లు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేరళ ప్రభుత్వం సెంటు భూమికి రూ.ఐదు లక్షల నష్టపరిహారం అందజేసిందని వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున:పరిశీలించి ఒఆర్ఆర్ నోటిఫికేషను రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతుల తరపున పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో ఎపి రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, పగడాల వీరాంజనేయులు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్, భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలి




**విజయనగరం, పతాకం న్యూస్:** డ్రైవర్లు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని రవాణా శాఖ ఉపకమిషనర్ మణికుమార్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విజయనగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయం నుంచి జాతీ య రహదారి వరకూ ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం డ్రైవర్లకు ఆరోగ్య, నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా శాఖాధికారులు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. అలాగే డ్రైవర్లకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి, వారు విధులు నిర్వహిం చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటా రు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు దుర్గాప్రసాద్, శశికుమార్, శివరామగోపాల్, ఉషా, శ్రా వ్య, రమేష్‌కుమార్, నవీన్‌కుమార్, ఐశ్వర్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో మరో కీలక ముందడుగు

## ఎనిమిది చోట్ల హౌస్ బోట్లు!



**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రం ప్రభుత్వం పర్యాటక రంగంపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మరో కీలక ముందడుగు పడనుంది. పర్యాటకుల కోసం రాష్ట్రంలో 8 ప్రాంతాల్లో త్వరలో హౌస్ బోట్లు అందుబాటులోకి రానున్నాయి. పలు ప్రైవేట్ ఆపరేటర్లు ప్రధాన నదులు, జలాశయాల్లో వీటిని నిర్వహించేందుకు ముందుకొచ్చారు. గతంలో పలుచోట్ల రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో హౌస్ బోట్లు ప్రారంభించినా నిర్వహణపరంగా ఇబ్బందులు తలెత్తాయి. వీటిలో కొన్ని బోట్లు మూలకు చేరాయి. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రైవేట్ ఆపరేటర్ల ఆధ్వర్యంలో వీటి నిర్వహణకు ప్రభుత్వం అనుమతులిస్తోంది. రాష్ట్రంలో 8 చోట్ల సింగిల్, డబుల్ బెడ్ రూం హౌస్ బోట్ల నిర్వహణకు ప్రభుత్వం అనుమతించింది. సూర్యలంక, భవానీ ద్వీపం, రాజమహేంద్రవరంలోని సరస్వతీ ఘాట్, పుష్కర ఘాట్, వైఎస్సార్ కడప జిల్లా గండికోట, అనకాపల్లి జిల్లా కొండకాకర్ల సరస్సు, విశాఖపట్నం జిల్లా గంభీరం, అల్లూరి జిల్లా తాజంగి జలాశయాలు వీటిలో ఉన్నాయి. బోట్ల నిర్వహణకు వివిధ ప్రైవేట్ సంస్థలు ఎనిమిది చోట్లా కలిపి రూ.10 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి.


విజయవాడలో కృష్ణా నది మధ్యలోని భవానీ ద్వీపంలో హౌస్ బోట్లను సీఎం చంద్రబాబు ఇటీవల ప్రారంభించారు. టికెట్ బుకింగ్ ఇంకా ప్రారంభించాల్సి ఉంది. ద్వీపంలో రెండు హౌస్ బోట్లు, మరో రొమాంటిక్ ఫ్లోట్, డైన్ బోటు సిద్ధం చేశారు. తాజంగి, కొండకాకర్ల సరస్సు, గంభీరం జలాశయంలో బోట్ల నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదనలు కలెక్టర్ల ద్వారా పర్యావరణ, జలవనరుల పరిశీలనకు వెళ్లాయి. త్వరలో అనుమతులు రానున్నాయి. స్వర్ణాల చెరువు (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా), గార్గేయపురం (కర్నూలు) ఎదుర్లంక (డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ)లోనూ బోట్ల నిర్వహణకు తాత్కాలిక అనుమతులివ్వనున్నారు. ఒక్కో బోటులో ఆరుగురికి సరిపడా సదుపాయాలు కల్పిస్తున్నారు. వీటిలో రాత్రులు బస చేయవచ్చు. నది ఒడ్డున జెట్టీ వద్ద వీటిని నిలిపి ఉంచుతారు. రొమాంటిక్ ఫ్లోట్, డైన్ బోటులో జన్మదినోత్సవాలు, వార్షికోత్సవాలు, సభలు, సమావేశాలు నిర్వహించుకోవచ్చు. అదే బోటుపై లంచ్, డిన్నర్‌లకు ఏర్పాట్లు చేయనున్నారు.

బోట్ల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జెట్టీల ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయిస్తున్నారు. విద్యుత్తు, తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. బోట్లలో ప్రయాణించే పర్యాటకుల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. బోట్లు నడిపే ప్రతిచోటా కంట్రోల్ రూం విధిగా ఉండాలని ప్రభుత్వం పర్యాటకశాఖను ఆదేశించింది. రెవెన్యూ, పోలీస్, జలవనరులశాఖ ఉద్యోగులు కంట్రోల్ రూంలో ఉంటారు. బోట్లలో భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా, లేదా? బోట్లు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారో లేదో పరిశీలిస్తారు. నదులు, జలాశయాల్లో వరద ఉధ్ధృతి ఉంటే బోట్ల నిర్వహణను నిలిపివేస్తారు.

# ఏపీపై రుణభారం రూ.4.33 లక్షల కోట్లు..

## 2064 వరకు కట్టాల్సిందేనని ఆర్‌బీఐ నివేదిక

**అమరావతి, పతాకం న్యూస్:** రిజర్వ్ బ్యాంక్ వివిధ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులపై తాజాగా వెలువరించిన నివేదిక ఈ అంశాన్ని విశ్లేషించింది. దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వాలు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఉమ్మడి, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో సెక్యూరిటీల వేలంలో తీసుకున్న రుణాలు తీరాలంటే 2064వ సంవత్సరం రావాల్సిందే అంటున్నారు సంబంధిత నిపుణులు. అంటే, ఈ అప్పు తీరేందుకు మరో 38 ఏళ్లు పడుతుందన్నమాట. కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రతి రాష్ట్రానికి రుణాలు తీసుకునేందుకు అనుమతులిస్తుంది. ఆ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి విలువను లెక్కించి, అందులో 3% వరకు రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలు తీసుకునేందుకు కేంద్ర ఆర్థికశాఖ అనుమతి ఇస్తూ ఉంటుంది. ఈ అనుమతులు రెండు విడతలుగా అంటే ముందు అర్ధ సంవత్సరానికి, తర్వాత రెండు త్రైమాసికాలకు వేర్వేరుగా లభిస్తాయి. ఇందుకు అనుగుణంగా ఆర్‌బీఐ సెక్యూరిటీల వేలం వేసి, ఆయా ప్రభుత్వాలకు రుణాలు సమకూరుస్తుంది. రాష్ట్ర విభజనకు ముందు నుంచీ వివిధ ప్రభుత్వాలు సెక్యూరిటీల వేలం రూపంలో చేసిన అప్పులు, విభజన సమయంలో ఏపీకీ వాటాగా సంక్రమించాయి. ఆ తర్వాతి ప్రభుత్వాలు కూడా ఏటా రుణాలు తీసుకుంటూనే, మరోవైపు పాత అప్పులకు అసలు, వడ్డీ కలిపి చెల్లిస్తున్నాయి. ఇలా ఒక్క సెక్యూరిటీల రూపంలోనే ఏపీపై 2025 మార్చి 31 వరకు ఉన్న భారం రూ.4,33,443 కోట్లుగా ఆర్‌బీఐ లెక్క తేల్చింది. ఈ అప్పు తీరాలంటే 2064 వరకు ఏటా కొంతమొత్తం చొప్పున చెల్లించాల్సి ఉంటుందని నివేదికలో పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సహా వచ్చే ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి రుణాలు తీర్చాలంటే రూ.93,982 కోట్లు అవసరం. ఈ ఒక్క అప్పు తీర్చాలంటేనే రాష్ట్ర బడ్జెట్‌పై ఏటా సుమారు రూ.20 వేల కోట్ల భారం పడుతుంది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఇందుకు రూ.20,050 కోట్లు కేటాయించారు. వచ్చే ఏడాది రూ.18,109 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. 2028-29, 2029-30 ఆర్థిక సంవత్సరాల్లోనూ ఏటా రూ.20 వేల కోట్లకు మించి కేటాయించాల్సి ఉంటుంది. మొత్తం అప్పులో ఏడాది లోపు తీర్చగలిగేది 4.6%, ఐదేళ్ల లోపు కట్టగలిగేది 17.1%, 5-10 ఏళ్ల గడువులో చెల్లించేది 27%. 10-20 ఏళ్ల వ్యవధిలో తీర్చాల్సిన అప్పు 47.8 శాతంగా ఉన్నట్లు ఆర్‌బీఐ విశ్లేషించింది.




ఇది కేవలం సెక్యూరిటీల వేలం ద్వారా సేకరించిన అప్పులకు సంబంధించింది మాత్రమే. ప్రావిడెంట్ ఫండ్, నాబార్డ్, ఇతర బాండ్లు, విద్యుత్ సంస్థల బకాయిలు, కార్పొరేషన్ల రుణాలు వంటివి కూడా భారంగా పరిణమిస్తున్నాయి. బడ్జెట్‌లో సింహభాగం సెక్యూరిటీ వేలం ద్వారా తీసుకున్న అప్పులు, వాటికి వడ్డీలు, ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్లకే సరిపోతుంది. వీటికితోడు గత ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతభత్యాలు, ఆర్థిక ప్రయోజనాలు సహా గుత్తేదార్ల బిల్లులు భారీగా బకాయిలు పెట్టింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత లెక్కల ప్రకారం 2040 నుంచి 2064 మధ్య దాదాపు రూ.లక్ష కోట్ల సెక్యూరిటీ రుణాల భారం మోయాల్సి ఉంటుంది. ఆ 24 ఏళ్లలో రూ.99,293 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఆర్‌బీఐ లెక్క తేల్చింది. ప్రస్తుతం ఈ భారం.. మొత్తం అప్పులో 4.5%గా ఉంది. 2030 వరకూ దాదాపు ఇదే లెక్కన అప్పులు కడుతూ పోవాల్సిందే. ఆ తర్వాత అది ఏటా 5.5 శాతానికి పెరగవచ్చని అంచనా.

## వేధింపులు తట్టుకోలేక

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



**వరంగల్, పతాకం న్యూస్:** ఇద్దరు యువకులు వేధించడం, అవమానించడం తట్టుకోలేక ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీత్యతండాకు చెందిన అనిత.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. అనితను తొర్రూరు మండలానికి చెందిన దూరపు బంధువు రాజేందర్ పెళ్లి చేసుకుంటానని నాలుగేళ్లుగా చెబుతూ వస్తున్నాడు. ఇటీవల అనిత డ్యూటీలో ఉండగా వీడియో కాల్ చేయమని చెప్పడం, ఎవరితోనో మాట్లాడుతున్నావంటూ రాజేందర్ ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. అతని వేధింపులు తట్టుకోలేక అనిత తన తల్లిదండ్రులతో చెప్పి బాధపడింది. రాజేందర్ పద్ధతి నచ్చక, తమ కూతురుని అతడికి ఇచ్చి పెళ్లి చేయడం కుదరదని తేల్చి చెప్పారు. అయినా అనితను పెళ్లి చేసుకుంటానంటూ బతిమలాడుతూనే ఉన్నాడు. మరోవైపు అనిత తన క్లాస్‌మేట్ అయిన జబ్బార్ లాల్‌ని ప్రేమించడం మొదలుపెట్టింది. ఇద్దరూ పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుందామని భావించారు. ఇటీవల జబ్బార్ కూడా మోసగాడని తేలింది. పెళ్లి చేసుకోవాలంటే డబ్బులు ఇవ్వాలని పదేపదే వేధించడం మొదలు పెట్టాడు. జబ్బార్ వేధింపులు తట్టుకోలేక మనస్తాపానికి గురైన అనిత ఈ నెల 27న రాజేందర్ కు ఫోన్ చేసి 'నువ్వు, జబ్బార్ నా జీవితంతో ఆడుకున్నారు, నన్ను వేధించారు, అవమానించారు, మీ వల్లనే నేను ఆత్మహత్య చేసుకుంటున్నా' అంటూ బాధపడింది.

అనితకు ధైర్యం చెప్పాల్సిన రాజేందర్ నిర్లక్ష్యంగా 'చావు.. నీ ఇష్టం' అంటూ ఫోన్ కట్ చేశాడు. దాంతో అనిత తీవ్ర మనస్తాపానికి గురై గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ అనిత కన్నుమూసింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు రాజేందర్, జబ్బార్ లపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.


# ఆస్తమా రావడానికి కారణాలు ఏంటి?

వాతావరణంలో క్రమక్రమంగా చోటు చేసుకుంటున్న మార్పుల వలన చాలా మంది కొన్ని దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతుంటారు. అందులో ముఖ్యమైనది ఆస్తమా (ఉబ్బసం) వ్యాధి. ఇది చిన్న పిల్లల్లో, పెద్దవారిలో వచ్చే శ్వాస సంబంధ వ్యాధి. ఆస్తమా సంభవిస్తే మాత్రం ఊపిరితిత్తుల్లో వాపు వల్ల వాయు మార్గాలు కుంచించుకుపోతాయి. దీని వల్ల శ్వాసకు అడ్డంకులు ఏర్పడి పేషంట్ సరిగ్గా గాలి తీసుకోలేక ఇబ్బందిపడతాడు. ఈ వ్యాధిగ్రస్తుల్లో ముఖ్యంగా ఆయాసం, దగ్గు బాగా ఇబ్బంది పెడతాయి. ముఖ్యంగా వానకాలం, శీతకాలం ఈ సమస్య మరింత పెరుగుతుంది. ఈ రెండు బుతువుల్లో సూర్యరశ్మి తక్కువగా ఉండటం వల్ల విటమిన్-డి తగ్గిపోతుంది. దీంతో రోగ నిరోధక శక్తి మరింత పడిపోయి ఆస్తమా తీవ్రరూపం దాల్చుతుంది. పుట్టిన పిల్లల దగ్గర నుంచి 30-35 సంవత్సరాలైనా పెద్దవారిలో కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న పిల్లల్లో పుట్టినప్పటి నుంచి ఈ వ్యాధి ఉన్నట్లయితే దానిని చైల్డ్‌హుడ్ ఆన్సెట్ ఆస్తమా అంటారు. అదే కొంత మందిలో చిన్నప్పుడు ఆస్తమా లక్షణాలు లేకుండా పెద్దవారిగా ఉన్నప్పుడు అంటే 20 సంవత్సరాల పైబడి ఉన్న వారిలో గనుక ఆస్తమా వస్తే దానిని అడల్ట్ ఆన్సెట్ ఆస్తమా అంటారు.

**ఆస్తమా రావడానికి గల కారణాలు**

ఈ ఆస్తమా వ్యాధి రావడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ ముఖ్యంగా: వంశపారం పర్యం, వాతావరణ కాలుష్యం, దీర్ఘకాలిక జలుబు, సైనస్ ఇన్‌ఫెక్షన్స్, దుమ్ము, ధూళి, బూజు, పెంపుడు జంతువుల వెంట్రుకలు, ఆహార పదార్థాలలోని రసాయనాల వంటి వల్ల ఈ ఆస్తమా వస్తుంది. చర్మ వ్యాధులు ఉన్న చిన్నారులకు ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ.

తల్లిదండ్రులు ఆస్తమా బాధితులు అయితే పిల్లలకు కూడా ఆస్తమా వచ్చే అవకాశం ఉంటుంది. జలుబు లాంటి వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా ఆస్తమా రావచ్చు. వాయు కాలుష్యం, సిగరెట్ పొగ, సెంటు వాసనలు, దుమ్ము, ధూళి



మూలానా కూడా ఈ వ్యాధి సంభవిస్తుంది. యాస్పిరిన్ వంటి నొప్పి తగ్గించే ఔషధాలు, బీపీ నియంత్రణకు వాడే కొన్ని మందులు వాడటం వల్ల కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. అజీర్తి, గ్యాస్ ట్రబుల్, మానసిక ఒత్తిళ్లు మొదలైన వాటి వల్ల కూడా ఆస్తమా వచ్చే ప్రమాదం ఉంది.

**ఆస్తమా వ్యాధి లక్షణాలు**

ఛాతీ బిగుసుకుపోయినట్లు ఉండటం. శ్వాసలో ఇబ్బంది రావడం. ఆయాసం రావడం. విపరీతమైన దగ్గుతో బాధపడటం. ఉదయం, రాత్రి వేళల్లో దగ్గు తీవ్రత పెరగడం. విపరీతంగా గురక పెట్టడం. ఊబకాయంతో ఇబ్బంది పడడం

గొంతులో ఈల వేసినట్టుగా శబ్దం రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**ఆస్తమా వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన ఆహారాలు**

ఆస్తమా వ్యాధి ఉన్న వారు ఆహారం విషయంలో తగినంత శ్రద్ధ తీసుకుంటే ఈ వ్యాధి వల్ల కలిగే సమస్య తీవ్రతను కొంత తగ్గించుకోవచ్చు.

పాలకూర: మెగ్నీషియానికి పాలకూర మంచి ఆధారము. ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో ఇది బాగా సహకరిస్తుంది. రెడ్ క్యాప్సికం: దీనిలో "సి" విటమిన్ (ఎస్కార్బిక్ యాసిడ్) ఎక్కువగా ఉంటుంది. ఎర్ర మిరపకాయలోని ఎస్కార్బిక్ యాసిడ్ "ఫాస్ఫోలిపిడ్ స్టిరేజ్" అనే ఎంజైమ్ ఉత్పత్తిని అడ్డుకొని ఆస్తమాను నివారించ డంలో ఉపయోగపడుతుంది.

ఉల్లి: వీటిలో కూడా యాంటీ -- ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ అస్మాటిక్ ప్రభావాలున్నాయి. ఆరెంజ్: కమలా, నారింజ, నిమ్మలలో ఉండే విటమిన్ 'సి' ఆస్తమా లక్షణాలు తగ్గిస్తుంది. యాపిల్: యాపిల్‌లో ఉండే 'ఫైటోకెమికల్స్', యాపిల్ తొక్కలో ఉండే 'లైకోఫిన్' వంటివి ఆస్తమాతో ఇబ్బంది పడే వారి ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తాయి.

**ఆస్తమాకు చేసే చికిత్సా పద్ధతులు**

ఆస్తమా నుంచి ఉపశమనానికి 3 చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.

ఇన్‌హేలేషన్ థెరపీ: ఇన్‌హేలేషన్ థెరపీ అనేది ఆస్తమా వ్యాధికి ప్రపంచ వ్యాప్తంగా ఆమోదం పొందిన అత్యుత్తమ చికిత్సా విధానం. దీని వల్ల నేరుగా మందు వాయు మార్గం నుంచి ఊపిరితిత్తుల్లోకి వెళ్లి తక్షణం పనిచేస్తుంది.

**ఇన్‌హేలర్లు 2 రకాలు:**

రిలీవర్స్: తాత్కాలిక ఉపశమనం కలిగించేవి

ప్రివెంటర్స్: దీర్ఘకాలం వ్యాధిని అదుపులో ఉంచేవి.

ఇతర ఔషధాలతో పోల్చితే ఈ ఇన్ హేలర్స్ ద్వారా ఇచ్చే ఔషధాలు చాలా తక్కువ డోసేజీని కలిగి ఉంటాయి. కాబట్టి, నిరభ్యంతరంగా ఈ విధానాన్ని ఎంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతుంటారు. మాత్రల ద్వారా చేసే చికిత్స: అదే మాత్రల ద్వారా గనుక మందులను తీసుకుంటే అవి మొదట రక్తంలోకి వెళ్లి చిట్టచివరకు ఊపిరితిత్తులను చేరుకుని పనిచేస్తాయి. అందుకు కొంత ఎక్కువ సమయం పడుతుంది.

ఇంజక్షన్ రూపంలో ఇచ్చే వైద్యం: సిరప్‌లు, ఇంజక్షన్ల ద్వారా తీసుకునే మందు మొదట రక్తంలో కలిసి చివరగా లంగ్స్‌పై ప్రభావాన్ని చూపుతాయి. ఈ మందులు రక్తంలో కలవడం వల్ల శరీరంలోని ఇతర భాగాలకు చేరిపోయి దుష్ప్రభావం చూపే అవకాశం ఉంది.

**ఇన్‌హేలర్ థెరపీని ఎవరెవరు తీసుకోవచ్చు?**

ఇన్‌హేలర్ థెరపీని 3 నెలల పసిబిడ్డ నుంచి పండు ముసలి వరకు ఎవరైనా తీసుకోవచ్చు. ఆస్తమాకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య విధానాల్లో ఇన్‌హేలేషన్ థెరపీనే సురక్షిత విధానం. ఈ విధమైన ప్రక్రియ ఆస్తమా వ్యాధిని పూర్తిగా అదుపు చేసి, సాధారణ జీవితాన్ని గడపటానికి వీలు కలుగజేస్తుంది. ఇన్‌హేలేషన్ థెరపీని పౌడర్ రూపంలో, వాయు రూపంలో తీసుకోవచ్చు. ఈ వ్యాధి ఏ దశలో ఉంది మరియు దీని తీవ్రతను నిర్ధారించుకొని దానికనుగుణంగా చికిత్స చేయడం అనేది చాలా ముఖ్యమైన అంశం. కొన్ని ముందస్తు చర్యల వల్ల ఆస్తమా వ్యాధిని చాలా సులువుగా నిర్ధారించవచ్చు.

# అందంగా కనిపించాలంటే.. ఒత్తిడికి దూరంగా ఉండాలి



దీర్ఘకాలిక ఒత్తిడి, ఆందోళన శరీర ఆరోగ్యంతోపాటు అందంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఒత్తికి గురైనప్పుడు శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుందని చెబుతున్నారు. తద్వారా జరిగే శారీరక మార్పుల వల్ల అందంపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు. అంతేకాదు, ఒత్తిడికి గురైనప్పుడు ఏది పడితే అది తినడం వల్ల జీవనశైలిలో కూడా మార్పులు వస్తాయని పేర్కొంటున్నారు. మరి, ఈ నేపథ్యంలో ఒత్తిడి, ఆందోళనలకు గురైనప్పుడు ఎలాంటి మార్పులు వస్తాయి? వాటిని ఎలా అధిగమించాలి? అన్నది ఇప్పుడు చూద్దాం.

ఒత్తిడి, ఆందోళనకు గురైనప్పుడు శరీరంలో అధిక మొత్తంలో కార్టిసాల్ విడుదలవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ హార్మోన్ చర్మంపై ఉండే సెబేషియస్ గ్రంథులను ప్రేరేపించి ఎక్కువ మొత్తంలో నూనెలు విడుదలయ్యేలా చేస్తుందట. దీంతో చర్మ గ్రంథులు మూసుకుపోయి మొటిమలు వస్తాయని పేర్కొంటున్నారు. ఒత్తిడి వల్ల మొటిమలు, జుట్టు రాలడం, జుట్టు వల్చబడటం, తామర, సోరియాసిస్, దద్దుర్లు లాంటి సమస్యలు వస్తాయని అధ్యయనం పేర్కొంది.

ఐ బ్యాగ్స్ : మాములుగా వయసు పైబడే కొద్దీ కనురెప్పలు ఉబ్బడం, కళ్ల కింద డార్క్ సర్కిల్ లాంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు, పిగ్మెంటేషన్, చిన్నవయసులోనే చర్మం ముడతలు పడటం, చర్మం స్థితిస్థాపకతను కోల్పోవడం జరుగుతుందని వివరిస్తున్నారు. ఇలా ఒత్తిడి అనేది అందంపై పలు రకాలుగా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలియ జేస్తున్నారు.

చర్మం కింద ఉండే లిపిడ్స్, ప్రొటీన్ అనేవి చర్మ కణాలు తేమగా ఉండడంలో సహకరిస్తాయంటున్నారు నిపుణులు. అయితే, ఒత్తిడి కారణంగా వాటి పనితీరు దెబ్బ తింటుందని పేర్కొంటున్నారు. దీంతో చర్మం పొడిబారిపోవడం, దురద రావడం వంటి సమస్యలు వస్తాయని తెలియజేస్తున్నారు. మానసిక ఒత్తిడి చర్మపు పై పొర అయిన ఎపిడెర్మల్ అవరోధాన్ని కూడా దెబ్బతీస్తుందని ప్రుతీఝుతిం.వఎబ అధ్యయనం పేర్కొంది.

మానసిక ఒత్తిడి ఎంత ఎక్కువైతే జుట్టు అంతగా నెరిసిపోయే అవకాశం ఉంటుందం టున్నారు నిపుణులు. జుట్టుకు సహజసిద్ధమైన నలుపు రంగును అందించే మెలనోసైట్స్ ఒత్తిడి కారణంగా క్రమంగా తగ్గిపోతుందని చెబు తున్నారు. దీంతో కొత్తగా పుట్టుకొచ్చే కణాలకు మెలనిన్ అందక జుట్టు నెరిసిపోవడం ప్రారంభమవుతుందని తెలియజేస్తున్నారు. అంతేకాదు, దీర్ఘకాలిక మానసిక సమస్యలు హెయిర్ గ్రోత్ ఆగిపోయేలా చేసి, అది పూర్తిగా నిర్జీవమైపోయేలా చేస్తాయని వివరిస్తున్నారు.

ఒత్తిడి కారణంగా సౌందర్యంపై ఇంతలా ప్రభావం పడుతుంది కాబట్టే ఇలాంటి మానసిక సమస్యలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని చిన్న చిన్న చిట్కాల్ని పాటించాలని సూ చిస్తున్నారు. ఖాళీగా ఉంటే ఏవేవో ఆలోచనలతో మనసంతా గందరగోళంగా ఉంటుంది. ఇలాంటప్పుడు మనకు ఏ పనైతే ఇష్టంగా చేయాలనిపిస్తుందో ఆ పనిలో బిజీగా మారిపోవాలంటున్నారు నిపుణులు. దీంతో మనసు ప్రశాంతంగా ఉండడంతోపాటు ఏదో తెలియని సంతృప్తి కలుగుతుందని చెబుతున్నారు.

# బీజేపీ అణచివేత, విభజన రాజకీయాలపై ఐక్యపోరాటం



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** బిజెపి అణచివేత పాలన, విభజన రాజకీయాలను వ్యతిరేకిస్తూ ఐక్యంగా పోరాడాలని సిపిఎం సీనియర్ నేత, ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ (ఎఎఆర్ఎం) ఉపాధ్యక్షులు బృందా కరత్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజన భూములను "కార్పొరేట్ షార్క్‌లకు" అప్పగిస్తోందని విమర్శించారు. త్రిపుర రాజధాని అగర్తలలో గణముక్తి పరిషత్ (జిఎంపి) 23వ మహాసభ సందర్భంగా రవీంద్ర శత వార్షికీ భవన్ ముందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రజల జీవితాలతో, జీవనోపాధితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని అన్నారు. "దేశంలోని గిరిజనులు చాలా కష్టకాలం ఎదుర్కొంటున్నారు. అటవీ హక్కుల చట్టం కింద వారికి కేటాయించిన భూములను, వారి జీవనోపాధిని ప్రభుత్వం పెద్ద కార్పొరేట్ దిగ్గజాలకు అప్పగించడానికి లాగేసుకుంటోంది. మనం దీనికి వ్యతిరేకంగా పోరాడాలి. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ బిజెపి ప్రభుత్వాలను ఓడించాలి" అని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం మత భావజాలాన్ని అనుసరిస్తోందని, ముఖ్యంగా మహిళలు, అణగారిన వర్గాలపై వివక్ష చూపుతోందని విమర్శించారు. గణ ముక్తి పరిషత్ మహోజ్వల చరిత్రను, త్రిపుర గిరిజనుల సమస్యల పరిష్కారానికి అది చేసిన కృషిని గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో అస్థిర పరిస్థితులు, హింసాత్మక దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం త్రిపుర రాష్ట్ర కార్యదర్శి, ఎఎఆర్ఎం అధ్యక్షులు జితేంద్ర చౌదరి తదితరులు ప్రసంగించారు. అగర్తల టౌన్ హాల్‌లో జరిగిన మహాసభలో 550 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయాలని, కొత్త ఉద్యోగాలను సృష్టించాలని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని మహాసభ డిమాండ్ చేసింది. మెరుగైన వేతనాలతో ఎంజిఎన్ఆర్ఇజిఎ కింద 200 రోజుల ఉపాధి హామీ కల్పించాలని తీర్మానించింది. గిరిజన స్వయంప్రతిపత్తి కోసం 125వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదించాలని, త్రిపుర గిరిజన ప్రాంతాల స్వయం ప్రతిపత్తి జిల్లా మండలి (ఎడిసి), రాష్ట్ర పరిపాలనలో అవినీతికి వ్యతిరేకంగా తీర్మానాలు చేసింది.

# తగ్గిన బర్లీ పొగాకు సాగు..

## గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మూడొంతులు తగ్గుదల



**కొయ్యూరు, పతాకం న్యూస్:** : మండలంలో బర్లీ పొగాకు సాగు తగ్గిపోయింది. గత ఏడాది సుమారు రెండు వేల ఎకరాల్లో సాగు చేయగా, ఈ ఏడాది 500 ఎకరాలకే పరిమితమైంది. ఐటీసీ కంపెనీ బర్లీ పొగాకు విత్తన మార్పిడి కారణంగా దిగుబడి తగ్గుతుందన్న ఉద్దేశంతో రైతులు ఈ ఏడాది వెనకడుగు వేశారు.

ప్రతి ఏడాది ఇచ్చే విత్తనాలకు బదులుగా ఈ ఏడాది కొత్త రకం విత్తనాలను ఐటీసీ కంపెనీ యాజమాన్యం రైతులకు ఇచ్చింది. పైగా మొక్క దిగువ, పైన ఉన్న ఆకులను కొనుగోలు చేయబోమని ఆంక్షలు పెట్టింది. దీంతో నష్టపోతామని భావించి బర్లీ పొగాకు సాగును రైతులు ఈ ఏడాది మూడొంతులు తగ్గించారు. మండలంలో సాగునీటి ఆధారంగా చింతలపూడి, మాకవరం, కొమ్మిక, కంఠారం, బాలారం, ఆడాకుల, బకులూరుతో పాటు మరో నాలుగు పంచాయతీల్లో ఈ సీజన్‌లో (పండుగ అనంతరం వేసవి సాగులో భాగంగా)బర్లీ పొగాకు సాగును ఏటా సుమారు రెండు వేల ఎకరాల్లో రైతులు చేసేవారు. గతంలో బ్లాంకెట్ ఏ-1 విత్తనంతో రైతులకు లాభాలు వచ్చేవి. అయితే ఈ సంవత్సరం వర్షాధార పంటలో ఆ విత్తనానికి బదులుగా ఐటీసీ కంపెనీ బ్లాంకెట్ ఏ-2 ప్రవేశపెట్టి విత్తనం మార్పిడి చేయడమే కాకుండా మొక్కకు దిగువ వరుస ఆకులు, పైన ఉన్న ఆకులు మినహా మధ్యన వచ్చే ఆకులనే కొనుగోలు చేసేలా ఆంక్షలు పెట్టడంతో రైతాంగం దిగుబడి మొత్తం అమ్ముకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికి తోడు గత సంవత్సరం వరకు ఇచ్చిన బ్లాంకెట్ ఏ-1 విత్తనం సాగుతో మొక్కకు 36 నుంచి 38 మేర ఆకులు వచ్చేవి. ప్రస్తుతం సాగు చేసిన బ్లాంకెట్-2 విత్తన మొక్కకు కేవలం 24 ఆకులు వచ్చి అనంతరం పువ్వు వచ్చేస్తుంది. దీంతో దిగుబడి తగ్గిపోవడమే కాకుండా బర్లీ పొగాకు కొనుగోలు చేసే కంపెనీ ఆంక్షల వలన గత సంవత్సరంతో పోలిస్తే సగానికి ఆదాయం తగ్గిపోయే పరిస్థితులు నెలకొన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. బర్లీ పొగాకు ఎకరానికి ప్రతీ ఏటా 1,000 కిలోల దిగుబడి రాగా, ఈ సంవత్సరం 600 కిలోలు దాటి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. గత సంవత్సరం బర్లీ పొగాకు కిలో రూ.115 ధర పలికింది. ఈ సంవత్సరం పొగాకు కొనుగోలు చేసే ఐటీసీ, ఐఎల్‌టీడీ, మెట్టపల్లి ఆదినారాయణ, తదితర కంపెనీలు వర్షాధార పంట చేతికి వచ్చినా ఇంకా ధర నిర్ణయించలేదు. దీంతో చేతికి వచ్చిన బర్లీ పొగాకు అమ్ముకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో వేసవిలో ప్రత్యామ్నాయ పంట వైపు దృష్టి సారిస్తున్నారు.




# డబ్ల్యూపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లిన ఆర్సీబీ

## గ్రేస్ హ్యారిస్, స్మృతి మంధాన మెరుపు అర్ధశతకాలు



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు ఫైనల్లోకి అడుగుపెట్టింది. వరుసగా రెండు ఓటముల తర్వాత ప్లేఆఫ్స్ సమీకరణాలు సంక్లిష్టంగా మారే ప్రమాదాన్ని ఎదుర్కొన్న స్మృతి మంధాన సేన, కీలకమైన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. వడోదరలోని బీసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో యూపీ వారియర్స్ పై 8 వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించి, టోర్నీ చరిత్రలో రెండోసారి ఫైనల్ చేరింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన ఆర్సీబీ, యూపీకి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన యూపీ వారియర్జ్‌కు ఓపెనర్లు కెప్టెన్ మెగ్ లానింగ్ (30 బంతుల్లో 41), దీప్తి శర్మ మంచి శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడిని నడిన్ డి క్లర్క్ విడదీసింది. లానింగ్ ఔటైన తర్వాత యూపీ ఇన్నింగ్స్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఒకవైపు దీప్తి శర్మ (43 బంతుల్లో 55) ఒంటరి పోరాటంతో అర్ధశతకం పూర్తి చేసినా, మరో ఎండ్‌లో సహకారం కరువైంది. అమీ జోన్స్ (1), హర్లీన్ డియోల్ (14), క్లో ట్రయాన్ (6) వంటి కీలక బ్యాటర్లు విఫలమవడంతో యూపీ వేగంగా వికెట్లు కోల్పోయింది.

ఆర్సీబీ బౌలర్లలో దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ నడిన్ డి క్లర్క్ అద్భుతంగా రాణించింది. కేవలం 22 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి యూపీ పతనాన్ని శాసించింది. ఆమె ధాటికి యూపీ బ్యాటింగ్ ఆర్డర్ నిలవలేకపోయింది. గ్రేస్ హారిస్ రెండు వికెట్లు, లారెన్ బెల్, శ్రేయాంక పాటిల్ చెరో వికెట్ తీయడంతో యూపీ వారియర్జ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు మాత్రమే చేయగలిగింది.

144 పరుగుల సాధారణ లక్ష్య ఛేదనలో ఆర్సీబీ ఓపెనర్లు గ్రేస్ హారిస్, కెప్టెన్ స్మృతి మంధాన ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి ఓవర్ నుంచే యూపీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా గ్రేస్ హారిస్ విధ్వంసకర బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. కేవలం 37 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 75 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 108 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.

హారిస్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన జార్జియా వోల్ (16)తో కలిసి మంధాన ఇన్నింగ్స్‌ను నడిపించింది. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన మంధాన, తర్వాత గేరు మార్చి కేవలం 27 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా 54 పరుగులు చేసింది. దీంతో ఆర్సీబీ కేవలం 13.1 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి, ఫైనల్‌కు అర్హత సాధించింది.

# సొంతగడ్డపై జరిగే చివరి టీ20లో సంజు శాంసన్‌పైనే అందరి దృష్టి



భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో చివరి అంకానికి రంగం సిద్ధమైంది. ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా, శనివారం జరిగే ఆఖరి మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను 4-1 తేడాతో ఘనంగా ముగించాలని చూస్తోంది. అయితే, అందరి దృష్టి మాత్రం కేరళ కుర్రాడు, హోం గ్రౌండ్‌లో బరిలోకి దిగుతున్న సంజూ శాంసన్‌పైనే కేంద్రీకృతమై ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు దారుణంగా విఫలమైన సంజూకి, తనను తాను నిరూపించుకోవడానికి ఇది సువర్ణావకాశం. తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం ఈ ఆసక్తికర పోరుకు వేదిక కానుంది. శుభ్‌మన్ గిల్‌పై వేటు వేయడంతో ఓపెనర్‌గా ప్రమోషన్ పొందిన సంజూ శాంసన్, ఈ సిరీస్‌లో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఆడిన నాలుగు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 40 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. సొంత ప్రేక్షకుల మధ్య ఆడుతున్న ఈ మ్యాచ్‌లోనైనా భారీ స్కోరు సాధించి, తనపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాలని అతను పట్టుదలగా ఉన్నాడు. మరోవైపు, ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఈ మ్యాచ్‌లో రాణించడం సంజూ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. తుది జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలంటే ఈ మ్యాచ్‌లో అతను తప్పక రాణించాల్సి ఉంది. కాగా, గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో భారత్‌కు మంచి రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన నాలుగు టీ20 మ్యాచ్‌లలో మూడింటిలో విజయం సాధించింది. ఈ మైదానంలో తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 155 పరుగులు కాగా, 2023లో ఆస్ట్రేలియాపై భారత్ 235 పరుగుల భారీ స్కోరును నమోదు చేయడం గమనార్హం. ఒకవైపు సిరీస్‌ను విజయంతో ముగించి, ప్రపంచకప్ ముందు ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగాలని భారత్ భావిస్తుండగా, మరోవైపు కనీసం ఆఖరి మ్యాచ్‌లోనైనా గెలిచి పర్యటనను గౌరవప్రదంగా ముగించాలని న్యూజిలాండ్ పట్టుదలగా ఉంది. శనివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.




# కంటతడి పెట్టించే ప్రేమకథ 'సిరై'

## మూవీ రివ్యూ



'ప్రేమ' అనే రెండు అక్షరాలకు సరైన నిదర్శనాలు చూపించలేము .. నిర్వచనాలు చెప్పలేము. విడిపోతే బ్రతకలేనిది ప్రేమనో .. బ్రతుకున్నంత వరకూ విడిపోలేనిది ప్రేమనో తేల్చి చెప్పడం చాలా కష్టం. పున్నమి వెన్నెల .. సముద్రం మాదిరిగా ప్రేమ కూడా ఎప్పుడూ కొత్తగానే కనిపిస్తుంది .. కొత్త అనుభూతులనే పంచుతుంది. అలాంటి ఒక ప్రేమకథనే 'సిరై'. 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. శ్రీను (విక్రమ్ ప్రభు) ఓ పోలీస్ కానిస్టేబుల్. అబ్దుల్ (అక్షయ్ కుమార్) అనే ఒక ఖైదీని 'శివగంగై' కోర్టుకు తరలించవలసి వస్తుంది. శ్రీనుతో పాటు, పాండు – మురళి అనే కానిస్టేబుల్స్ కూడా ఖైదీతో పాటు ఒక బస్సులో బయల్దేరతారు. అబ్దుల్ ఒక మర్డర్ చేయడం వలన జైలుకు వస్తాడు. ఐదేళ్లుగా అతను కోర్టు చుట్టూ తిరుగుతూ ఉంటాడు. తల్లి కూడా చనిపోవడంతో అనాథగా మిగిలిపోయిన అతణ్ణి జామీన్ పై బయటకి తీసుకుని వచ్చేవారు లేకుండా పోతారు. తనని కోర్టుకు తీసుకుని వెళ్లే ముందు తనకి చేతికి గల బేడీలు తీసేయమని శ్రీనుని అబ్దుల్ కోరతాడు. హంతకులకు బేడీలు తీయకూడదని శ్రీను తేల్చి చెబుతాడు. అప్పటి నుంచి అబ్దుల్ ఆ పోలీసుల నుంచి తప్పించుకునే అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటాడు. అలాంటి పరిస్థితులలో ఒక 'ధాబా' దగ్గర బస్సును ఆపుతారు. అబ్దుల్ తో పాటు బస్సులో మురళి ఉండగా, హోటల్ బయట ఒక ప్రయాణీకుడితో పాండు గొడవ పడతాడు. బస్సులో నుంచి అది చూసిన మురళి అక్కడికి పెరిగెత్తుకు వెళతాడు. అదే సమయంలో శ్రీను కూడా ఆ గొడవ దగ్గరికి చేరుకుంటాడు. అక్కడి గొడవ సద్దుమణిగేలా చేస్తాడు. ఈ లోగా అబ్దుల్ ఉన్న బస్సు అక్కడి నుంచి వెళ్లిపోతుంది. తన 'గన్' కూడా బస్సులోనే ఉండిపోయిందని శ్రీనుతో మురళి చెబుతాడు. దాంతో శ్రీను నివ్వెరపోతాడు. అబ్దుల్ ను వాళ్లు తిరిగి పట్టుకోగలుగుతారా? అతను హత్య చేసింది ఎవరిని? ఎందుకోసం హత్య చేశాడు? కోర్టు దగ్గర బేడీలు తీసేయమని అతను ఎందుకు రిక్వెస్ట్ చేశాడు? అనేది కథ. నిజమైన ప్రేమ .. నిస్వార్థమైన ప్రేమ .. నిజాయితీ కలిగిన ప్రేమ .. ఈ రోజులలో కనుమరుగవుతోంది. ఆకర్షణని ప్రేమ అనుకుని .. ఆ భ్రమలో బ్రతుకుతున్న జంటలే ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. అవసరాన్ని బట్టి పుట్టే ప్రేమలు, అవకాశాన్ని బట్టి మారిపోవడమే ఎక్కువగా అనుభవంలోకి వస్తుంటాయి. ట్రెండ్ కి తగినట్టుగానే ప్రేమ పేరుతో చాలా సినిమాలు తెరపైకి వస్తున్నాయి. అవసరమైన ఫీల్ లేకపోవడంతో రెండో రోజున అదృశ్యమైపోతున్నాయి.

అలాంటి ఈ ట్రెండులో వచ్చిన సినిమానే 'సిరై'. ఇది ఒక పల్లెటూరి ప్రేమకథ. తల్లికోసం జైలుపాలై, ప్రేమించిన అమ్మాయి కోసం విడుదల కావాలనుకునే ఒక హంతకుడి కథ. అతని విడుదల కోసం వేయికళ్లతో ఎదురుచూసే ఒక ప్రియురాలి కథ. వాళ్లకి అండగా నిలబడటం కోసం తన ఉద్యోగాన్ని .. అధికారాన్ని పక్కన పెట్టిన ఒక సాధారణ కానిస్టేబుల్ కథ. మనసున్న ప్రతి ఒక్కరినీ ఏడిపించే కన్నీటి కథ ఇది. దర్శకుడు ఈ కథాకథనాలను డిజైన్ చేసుకున్న తీరు గొప్పగా అనిపిస్తుంది. ముగ్గురులు పోలీసులు ఒక హంతకుడిని వెంటబెట్టుకుని కోర్టుకు బయల్దేరుతారు. దార్లో ఏం జరుగుతుంది? ఆ యువకుడు ఎందుకు హత్య చేశాడు? ఎవరిని హత్య చేశాడు? అనే విషయాన్ని తెలుసుకోవడం కోసమే ప్రేక్షకులు సిద్ధంగా ఉంటారు. ఆ సమయంలో ఆ నేరస్థుడి పట్ల పోలీసులు ఎంత కఠినంగా ఉంటారో .. ప్రేక్షకులు కూడా అదే భావనతో ఉంటారు. కథ కొంత దూరం వెళ్లిన తరువాత, ఆ యువకుడు ఆ కేసు నుంచి బయటపడాలి .. ప్రేమించిన అమ్మాయిని చేరుకోవాలి .. అందుకుగల అడ్డంకులు తొలగిపోవాలని దేవుళ్లకి దణ్ణాలు పెట్టుకోని ప్రేక్షకులు ఉండరు. అంత సహజంగా ఈ కథను .. పాత్రలను ప్రేక్షకుల హృదయాలకు సమీపంగా తీసుకుని వెళ్లిన దర్శకుడిని అభినందించకుండా ఉండలేం. 'మన కోసం ఎదురుచూసే మనిషి కోసం మనం బ్రతకాలి. మన కోసం బ్రతికే మనిషి కోసం మనం ఎంతకాలమైనా ఎదురుచూడాలి' అనే ఒకే ఒక లైన్ పై నడిచిన కథ ఇది. నిజమైన నేరస్థులు శిక్షించబడాలి. కానీ అనుకోకుండా జరిగిన సంఘటనల వలన నేరస్థులుగా మిలిపోయిన వాళ్లు ఎంతోమంది ఉన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ .. జైళ్లలోనే మగ్గుతున్నారు. అలాంటివారికి తమ పరిస్థితిని చెప్పుకునే అవకాశం ఇవ్వాలి .. వినడానికి అధికారులు సమయం కేటాయించాలి అనే సందేశాన్ని ఇస్తూ సాగే ఈ కథ .. అందరినీ ఆలోచింపజేస్తుంది. విలేజ్ నేపథ్యం .. ప్రేమజంట .. కులమతాల ప్రస్తావన .. కోర్టులు .. పోలీస్ వ్యవస్థ పనితీరును ప్రతిబింబిస్తూ నడిచే ఈ కథ, ఆడియన్స్ ను అలా కూర్చోబెడుతుంది. ముఖ్యంగా ప్రీ క్లైమాక్స్ .. క్లైమాక్స్ ఆడియన్స్ ను టెన్షన్ పెట్టేస్తాయి. ఈ ప్రేమికులను కాపాడటానికి .. కలపడానికి మనమేం చేయగలం? అని ప్రతి ప్రేక్షకుడు ఆలోచించేలా చేస్తాయి. పోలీస్ కానిస్టేబుల్ గా విక్రమ్ ప్రభు .. ఖైదీగా అక్షయ్ కుమార్ .. అతని ప్రియురాలిగా అనిష్మా నటన ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుంది. మాదేశ్ మాణిక్యం ఫోటోగ్రఫీ .. జస్టిన్ ప్రభాకరన్ నేపథ్య సంగీతం .. ఈ కథను నెక్స్ట్ లెవెల్ కి తీసుకుని వెళ్లాయి. ఫిలోమిన్ రాజ్ ఎడిటింగ్ చాలా బాగుంది. ఎక్కడా అనవసరమైన సీన్ అనేది కనిపించదు. కథ .. కథనం .. పాత్రలను డిజైన్ చేసిన విధానం .. సన్నివేశాలను ఆవిష్కరించిన విధానం .. నేపథ్య సంగీతం .. కెమెరా పనితనం .. ఇలా అన్నీ కుదిరిన సినిమా ఇది. ఈ మధ్య కాలంలో ఎమోషనల్ గా ఈ స్థాయిలో కనెక్ట్ అయ్యే సినిమా రాలేదనే చెప్పాలి.

# ఆ పాత్ర విషయంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ మోసం చేశాడు: ఈషా రెబ్బా



ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పై హీరోయిన్ ఈషా రెబ్బ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్రివిక్రమ్ తనను మోసం చేశాడని ఆమె అన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'అరవింద సమేత..' సినిమా గురించి మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రంలో ఈషా క్యారెక్టర్ రోల్ లో నటించింది. ఆ సమయంలో తనకు ఎన్నో సందేహాలు ఉన్నాయని... ఒక కమర్షియల్ సినమాలో సైడ్ క్యారెక్టర్స్ చేస్తే భవిష్యత్తులో కూడా తనకు అలాంటి పాత్రలే వస్తాయేమోనని భయపడ్డానని చెప్పారు.

అయితే తనది ప్రధానమైన పాత్ర అని త్రివిక్రమ్ చెబితే ఓకే చెప్పానని అన్నారు. పెద్ద బ్యానర్, పెద్ద డైరెక్టర్ కావడంతో నో చెప్పలేకపోయానని తెలిపారు. అయితే, సినిమా విడుదలైన తర్వాత పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని... సినిమాలో నీ పాత్ర ఏముందని తనకు చాలా మంది ఫోన్ చేశారని చెప్పారు. మంచి పాత్ర అని చెప్పి, ప్రాధాన్యత లేని క్యారెక్టర్ ఇచ్చి తనను త్రివిక్రమ్ మోసం చేశాడని అన్నారు. మంచి సినిమాలో అవకాశం వచ్చినందుకు సంతోషించాలో, ప్రాధాన్యత లేని పాత్ర చేసినందుకు బాధపడాలో అర్థం కాలేదని ఆవేదన వ్యక్తం చేసింది.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**